వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 153 విశాఖపట్నం, 28 మార్చి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పరిశ్రమల స్థాపనకు 21 రోజుల్లోనే భూమి కేటాయింపు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పారిశ్రామిక విధానాలను ఐదేళ్లకోసారి ప్రకటిస్తాయి. చాలావరకు ప్రభుత్వాలు పాలసీ కాల పరిమితి పూర్తయినప్పటికీ కూడా కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు కొంత సమయం తీసుకుంటుంది. దీనివలన పారిశ్రామిక వేత్తలు పలు రకాల అసౌకర్యాలకు గురవు తుంటారు. ఈ పరిస్థితికి స్వస్తి పలికి, ప్రస్తుత ఇండ స్ట్రియల్ పాలసీ కాలపరిమితి పూర్తి కాకుండానే, 2023-27 సంవత్సరానికి సంబంధించి నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ ఉపాధి కల్పనపై తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పారి శ్రామిక విధానాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం విశాఖలో ఆవిష్కరించారు. అలాగే పరిశ్రమల అనుమతులకు సంబంధించిన వైయస్సార్ ఏపీ1 యాప్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రంగాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో పెద్దపీట వేసిందని అన్నారు. అంతే కాకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన 96 క్లియరెన్స్ లను కేవలం 21 రోజుల్లోనే మంజూరు చేసేందుకు వైయస్సార్ ఏపీ1 అనే కొత్త యాప్ ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. విశాఖ కేంద్రంగా వైయస్సార్ ఏపీ 1 సెంటర్ ని అందుబాటులో తీసుకురానున్నామని, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో జిల్లా పరిశ్రమల కేంద్రాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాథ్ వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి అనబరిచే వారికి 21 రోజుల్లోనే భూ కేటాయింపులు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్త రించనున్నామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉమెన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నా మని మంత్రి అమర్నాథ్ వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో 14 సెక్టార్లను పరిగణలోకి తీసుకున్నా మని ఆయా సెక్టార్లలో పెట్టుబడులు రాబట్టనున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ డివైసెస్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రానున్నాయని ఆయన చెప్పారు. అదేవిధంగా డిఫెన్స్, ఎరోస్పేస్ రం గాలలో 15,000 కోట్ల రూపాయల జాయింట్ వెంచర్ ప్రారంభించనున్నా మని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్లో పాల్గొన్న దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే .. రాష్ట్రంలోని సుస్థిర ప్రభుత్వం, సంస్క రణలతో కూడిన పారిశ్రామిక విధానమే కారణమని ఆయన అన్నారు. కాగా నూతన పారిశ్రామిక విధానంలో ఇటు ప్రభుత్వానికి, పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నా మని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి నూతన పారిశ్రామిక విధానం అద్దం పడుతుందని అమర్నాథ్ వివరించారు. అలాగే ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 974 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతు న్నామని, తీరం వెంబడి పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, వీటిని ఆనుకుని సుమారు 48 వేల ఎకరాలలో పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు రవాణా వాడకాన్ని తగ్గించి, జల రవాణాను ప్రోత్సహించనున్నామని ఆయన చెప్పారు.

ఇదిలా ఉండగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ కింద కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యోచిస్తున్నట్లు అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే శ్రీ సిటీ ఇండస్ట్రియల్ పార్క్ ప్రపంచానికి ఒక ఉదాహ రణగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే ప్రైవేట్ ఎంఎస్ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయ నున్నామని కూడా మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆశ్చర్యపోయే విధంగా మన రాష్ట్రంలో సరికొత్త ప్రొడక్టను తీసుకురాను న్నామని ఆయన చెప్పారు. ఐటీ రంగంలో మాదిరిగా వాక్ టు వర్క్ కాన్సెప్ట్ ని మిగిలిన పరిశ్రమలకు తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఇన్నోవేషన్ రంగాన్ని

(మిగతా 2లో)

## అలిపిరి, మెట్ల మార్గంలో వచ్చే మూడు నెలలు దర్శనం టోకెన్లు



**తిరుమల/తిరుపతి:** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి భక్తుల కోరిక మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రయోగాత్మకంగా వారం రోజుల పాటు అలిపిరి మార్గంలో 10 వేల టోకెన్లు, శ్రీవారిమెట్టు మార్గంలో 5 వేల దివ్య దర్శనం టోకెన్లు మంజూరు చేస్తామని, ఆ తరువాత భక్తుల సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి వెల్లడించారు.

తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డితో కలిసి టీటీడీ ఛైర్మన్ వైవీ, సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. . తిరుమలలో రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీడియాకు వివరించారు.

ఏప్రిల్ 15 నుండి జుల్కై 15వ తేదీ వరకు తిరుమలలో శ్రీవారి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, కావున సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వీఐపీ, బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, రూ.300 దర్శన టికెట్లు చాలా వరకు తగ్గిస్తు న్నామని టీటీడీ చైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి వివరించారు. ఈ మూడు నెలల పాటు వీఐపీ సిఫారసు లేఖలను తగ్గించాలని సంబంధిత వ్యక్తులకు తాము కోరడం జరిగిందని టీటీడీ చైర్మన్ వైవీ, సుబ్బారెడ్డి మీడియాకు చెప్పారు.

సామాన్య భక్తులు శ్రీవారి దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుందని, ఆలయ మాడ వీధులు, భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో భక్తులకు కాళ్లు కాలకుండా కూల్ పెయింట్ వేస్తామని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి వివరించారు.

తిరుమలలో 7,500కు పైగా గదులు ఉన్నాయని, వీటిలో 40 వేల మందికి సరిపడా వసతి అందుబాటులో ఉంటుందని, దాదాపు 85 శాతం గదులు సామాన్య భక్తుల కోసమే కేటాయించడం జరిగిందని, ఇటీవల ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా గదుల కేటాయింపులో పారదర్శకతను పెం చడం జరిగిందని టీటీడీ చైర్మన్ వైవీ, సుబ్బారెడ్డి వివరించారు.

మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనం, పాత అన్నదానం కాంప్లెక్స్, పీఏసీ2, 4తోపాటు నారాయణగిరి ఉద్యాన వనాల్లోని క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో అన్నప్రసాదాలు పంపిణీ చేస్తామని, అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో జలప్రసాద కేంద్రాల ద్వారా భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతామని, మెరుగ్గా పారిశుద్ధ్య ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ చైర్మన్ వైవీ, సుబ్బారెడ్డి వివరించారు.

ప్రధాన కల్యాణకట్ట, మినీ కల్యాణకట్టల్లో నిరంతరాయంగా

(మిగతా 2లో)

## అత్యంత పోటీ ప్రపంచం యువతకు ఆహ్వానం పలుకుతోంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యంత పోటీ ప్రపంచం యువతను ఆహ్వానం పలుకుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఈసిఈ విభాగ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లా డుతూ నేటి తరం డిగ్రీలతో పాటు నైపు ణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచిం చారు. అనంత శక్తి విద్యార్థుల సొంత మని, మస్తిష్కంలో ఉద్భవించే ఆలో చనలను ఆచరణలో చూపాలని సూచిం చారు. భవిష్యత్ నాయకులుగా నేటి తరం యువతను మలచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత మార్పులు యువతకు సవాళ్లను విసురుతుందని, వీటికి పరిష్కారాలు చూపే సామర్థ్యా లను కలిగి ఉండాలని సూచించారు. భవిష్యత్ జీవితానికి అవసరమైన జ్ఞానా న్ని నైపుణ్యాలను విద్యార్థులకు అం దించే దిశగా ఆచార్యులు కృషిచేయాలని చెప్పారు. ఆచార్యులు ఆత్మావలోకనం చేసుకుంటూ అసాధారణ పనితీరు, ప్రగ తిని చూపాల్సిన అవసరం ఉందన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లా డుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ ఇంటిలిజెన్స్ రంగాలు సమా జంపై అత్యంత ప్రభావాన్ని చూపుతా యన్నారు. ఈ రంగంలో ఈసిఈ విద్యార్థులు అడుగిడాలన్నారు.

ఏయూ పూర్వ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ స్టార్టప్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ రంగాలలో ఏయూ సాధిస్తున్న ప్రగతి ప్రశంస నీయమన్నారు. జీవీపీ కళాశాల డీన్ ఆచార్య కె.రాజరాజేశ్వరి మాట్లాడుతూ అన్ని రంగాలలో ఏయూ అద్భుతమైన ప్రగతిని చూపుతోందన్నారు. నూతన కోర్సులను ప్రారంభించి, సమర్థవం తంగా నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును సంపాదిం చుకుందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, విభాగాధిపతి ఆచార్య పి.రాజేష్ కుమార్, అనిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ కృష్ణ, డాక్టర్ అనూరాధ, అరుణ, పి.వి శ్రీదేవి, కె.రమాసుధ తదితరులు ప్రసంగించారు.

## నేటి నుండి జి-20 దేశాల సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేడు, రేపు జరిగే జి-20 సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. సోమావారం ఆయన జివిఎంసీ కమిషనర్ పి రాజాబాబు, పోలీసు కమిషనర్ శ్రీ కాంత్ తో కలసి విశాఖ ఎయిర్ పోర్టు నుండి ఎన్ఎడి, మురళీనగర్, 24x7 త్రాగు నీరు ప్రాజెక్టు, తాటిచెట్లపాలెం, తెలుగుతల్లి ఫ్లై-ఓవర్, సిరిపురం, ఎయు బస్ స్టాప్, స్మార్ట్ సిటీ ఉడా పార్కు, సీతకొండ వ్యూ పాయింట్, గుడ్లవానిపాలెం, సాగర్ నగర్, ర్యాడిసన్ బ్లూ హోటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ నగరానికి విచ్చేయుచున్న దేశవిదేశీయుల ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామని, వచ్చిన అతిథులకు లైజనింగ్ అఫీసర్పును ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే వారు ప్రయాణించే మార్గాన్ని జివిఎంసి కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించి సుందరీకరణ పనులు, రోడ్లు, విద్యుత్ ఏర్పాటు చేసారని, వారికి భద్రత ఏర్పాట్లు పోలీసు కమిషనర్ పూర్తి స్థాయిలో సమీక్షిస్తునారని తెలిపారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ముఖ్యంగా ఎయిర్ పోర్టు నుండి ర్యాడిసన్ బ్లూ హోటల్ వరకు సుందరీకరణ పనులు రోడ్డు మార్గాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దామని, అతిథులు మురళీనగర్ లోని 24x7 తాగు నీరు ప్రాజెక్టును సందర్శించనందున అక్కడ ఏర్పాట్లను కలక్టర్, కమిషనర్ తో కలసి పరిశీలించమని, తెలుగుతల్లి ఫ్లై-ఓవర్ వద్ద ఆకర్షణీయమైన పెయింటింగు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. ఉడా పార్కులో పైలాన్ సాగర్ నగర్ "వ్యూ" పాయింట్, గుడ్లవానిపాలెం, సాగర్ నగర్ వరకు సుందరీకరణాన్ని, విద్యుత్ పనులు పూర్తిఅయ్యాయన్నారు.

(మిగతా 2లో)

## ఏపీలో కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం కారణంగా రూ.53 వేల కోట్లు అదనపు భారం

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 56 ప్రాజెక్టులకు సంబంధించి అంచనా వ్యయం 52.36 శాతం...అంటే అదనంగా 53 వేల కోట్ల రూపాయలు పెరిగినట్లు గణాంకాలు, కేంద్ర కార్యక్రమాల అమలు శాఖ సహాయ మంత్రి శ్రీ రావ్ ఇందర్‌జిత్ సింగ్ వెల్లడించారు. ఏపీలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తి కానందున ఆయా ప్రాజెక్టుల వాస్తవ అంచనా వ్యయం 40 శాతం పెరిగిన విషయం వాస్తవమేనా? వాస్తవమైతే ఆయా ప్రాజెక్టుల వివరాలు, పెరిగిన వాటి అంచనా వ్యయం మొత్తం ఎంతో తెలియ చేయండి అంటూ రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం తెలిపారు.

ప్రాజెక్టులను అమలు చేసే కేంద్ర సంస్థలు ఆన్‌లైన్ కంప్యూటరైజ్డ్ మానిటరింగ్ వ్యవస్థ (ఓసిఎంఎస్)లో ఆయా ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిని తెలిపే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుం టాయని మంత్రి చెప్పారు. 2023 ఫిబ్రవరి నాటికి అందిన ఫ్లాష్ రిపోర్ట్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1,01,272 కోట్ల రూపాయల వాస్తవ అంచనా విలువతో ప్రారంభించిన 56 ప్రాజెక్ట్ పనుల అం చనా విలువ 1,54,300 కోట్ల రూపాయలకు పెరిగి నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ 56 ప్రాజెక్టులలో 24 ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన జాప్యం కారణంగా అవి నిర్ణీత గడువులోగా పూర్తి కాలేదు. గడువులోగా ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కాకపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. అందులో సాంకేతిక, ఆర్థిక, పాలనాపరమైన కారణాలుంటాయి. ఇవి ప్రాజెక్ట్‌కు ప్రాజెక్ట్‌కు వేర్వేరుగా ఉంటాయి. ఆన్‌లైన్ కంప్యూ టరైజ్డ్ మానిటరింగ్ వ్యవస్థ (ఓసిఎంఎస్)లో నమో దైన వివరాల ప్రకారం ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తి కాకపోవడానికి ప్రధాన కారణాలలో శాంతి భద్రత సమస్యలు, భూసేకరణలో జాప్యం, పర్యా వరణ, అటవీ అనుమతుల్లో జాప్యం, నిధుల ఇబ్బందులు, ప్రాజెక్ట్ నిర్వాసితులకు పునరావా సంలో ఎదురయ్యే ఇబ్బందులు, స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ అనుమతుల్లో జాప్యం, కంట్రాక్టర్లతో సమస్యలు ప్రధాన కారణాలని మంత్రి వివరించారు.

కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టుల్లో జాప్యం, అంచనా వ్యయం పెరుగుదలను నివారించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రగతి కార్యక్రమం కింద వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా ప్రాజె క్టుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు, ఓసిఎం ఎస్ ద్వారా ప్రాజెక్టుల పర్యవేక్షణ, ఆయా మంత్రిత్వ శాఖల్లో రివైజ్డ్ కాస్ట్ కమిటీల ఏర్పాటుద్వారా ప్రాజెక్ట్ నిర్మాణంలో జాప్యం, వ్యయం పెరుగకుండా బా ధ్యతలను అప్పగించడం, మేజర్ ప్రాజెక్టుల నిర్మా ణంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు సహాయ పడేలా ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో సెంట్రల్ సెక్టర్ ప్రాజెక్ట్ కోఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలి పారు. 2014 జూన్ 30న ఆంధ్రప్రదేశ్ విభజన జరి గిన నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 22 చొప్పు న కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు అమలులో ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరిలో ఫ్లాష్ నివేది క ప్రకారం ఏపీలో 56, తెలంగాణలో 46 కేంద్ర ప్రభు త్వ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు.

**పోలవరం అంచనా వ్యయం...**
**10 వేల కోట్ల నుంచి 55 వేల కోట్లకు**

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 10,151 కోట్ల నుంచి 55,548 కోట్ల రూపాయలకు పెరిగినట్లు మంత్రి తన

(మిగతా 2లో)

## ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపర్చడమే జగన్ ధ్యేయం



**విజయనగరం:** ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచ డమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనికోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. వంగర మండల కేంద్రంలో రూ.90 లక్షలతో కొత్తగా నిర్మించిన తాశిల్దార్ కార్యాల యాన్ని, రూ.12.5 లక్షలతో ఆధునీకరించిన కోల్డ్ స్టోరేజ్ ని, రూ.15.5 లక్షలతో ఆధునీకరించిన వ్యవసాయ వృత్తిదారుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడికి సమీపంలో ఏర్పాటు చేసిన సభలో వైఎస్సార్ ఆశరా పథకం క్రింద మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మండలంలోని 772 సంఘాలకు చెందిన 8,306 మంది మహిళలకు రూ.5,55,00,000 విలువైన చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారా యణ మాట్లాడుతూ, తమది చేతల ప్రభుత్వ మని, ఏదైతే చెబుతామో...దానిని చేసి చూపి స్తామని అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్ర బాబులా ప్రజల్ని మోసం చేసే అలవాటు తమకు లేదని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయడం ద్వారా, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పూర్తిగా నిలబెట్టుకున్నారని చెప్పారు. ఇంతటి సంక్షేమ పథకాలను, ప్రజాహిత కార్యక్రమా లను గతంలో ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదని అన్నారు. ఇది ముఖ్యమంత్రి ఘనతగా పేర్కొన్నారు.

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### పరిశ్రమల స్థాపనకు 21 రోజుల్లోనే భూమి కేటాయింపు

ప్రోత్సహించేందుకు విశాఖలో ఐ స్పేస్ పేరుతో ఒక ఐకానిక్ టవర్ను నిర్మించనున్నామని తెలియజేశారు. కాగా రాష్ట్రంలోని వేర్ హౌసింగ్ కు పరిశ్రమల హెూదా కల్పిస్తూ నూతన పారిశ్రామిక విధానంలో దానిని పొందు పరిచామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో లో కాస్ట్ లో రిస్క్ బిజినెస్ ప్రధానంగా పాలసీని తీసుకు వస్తున్నామని అమర్నాథ్ వివరించారు. ఈ పారిశ్రామిక విధానాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఏర్పాటు చేయాలి? ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటి? తదితర అంశాలు పారిశ్రామికవేత్తలకు తెలిసే విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించామని పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం, ఈ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంపై ఆరా తీసిన తర్వాతే పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏ దేశాలకు ఏ ఏ వస్తువులు అవసరమవుతాయి అన్న సమాచారాన్ని సేకరించి, అందుకు తగ్గట్టు ఉత్పత్తులను తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు ఆయన సూచించారు.

పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజనా మాట్లాడుతూ ప్లగ్ అండ్ ప్లే ఫెసిలిటీని కొత్త ఇండస్ట్రియల్ పాలసీ ఆపరేషన్ గైడ్ లైన్లలో లో పొందుపరిచామని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంలో పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారు శ్రీధర్, శ్రావణి షిప్పింగ్ అధినేత సాంబశివరావు, ఏపీ ఐ డి సి చైర్పర్సన్ బండి పుణ్యశీల, సిఐఐ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అలిపిరి, మెట్ల మార్గంలో వచ్చే మూడు నెలలు దర్శనం టోకెన్లు

సేవలందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, వేసవిలో భక్తులకు ఎలాంటి కొరత లేకుండా తగినన్ని లడ్డూలు నిల్వ ఉంచుకుంటున్నామని, టీటీడీ విజిలెన్స్, పోలీసుల సమన్వయంతో భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పించడంతోపాటు ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామని టీటీడీ చైర్మన్ వైవీ, సుబ్బారెడ్డి వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి శ్రీవారి భక్తులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు.

### నేటి నుండి జి-20 దేశాల సదస్సు

తదుపరి పోలీసు కమిషనర్ మాట్లాడుతూ నగరానికి వచ్చే అతిధులకు ఎటువంటి ట్రాఫిక్ తో పాటూ బధ్రతతో కూడిన అన్ని చర్యలూ తీసుకున్నామని, 2500 మంది పోలీసులతో బద్రత ఏర్పాటుచేశామని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దారి పొడుగునా బధ్రతా చర్యలు చేపట్టామని తెలిపారు.

### ఏపీలో కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం కారణంగా రూ.53 వేల కోట్లు అదనపు భారం

జవాబులో వెల్లడించారు. ఫిబ్రవరి 2009లో 10,151 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి 2014 ధరలకు అనుగుణంగా సవరించిన అంచనాల ప్రకారం 55,548 కోట్లు వ్యయం చేయాల్సి ఉంది. అంటే 2009లో నిర్ణయించిన అంచనా వ్యయం కంటే మరో 45,397 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉన్నట్లు మంత్రి రావ్ ఇందర్జిత్ పేర్కొన్నారు. అలాగే విశాఖపట్నంలో హెచ్పీసీఎల్ ఆధ్వర్యంలోని విశాఖ రిఫైనరీ అధునీకరణ ప్రాజెక్టుకు 20,928 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని జూలై 2020లో అంచనా వేయగా అక్టోబర్ 2023లో సవరించిన అంచనా వ్యయం 26,264 కోట్లకు చేరింది. అంటే 5,336 కోట్ల అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు.

**2027నాటికి కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్**

1045 కోట్ల రూపాయల వ్యయంతో కోటిపల్లి-నర్సాపూరం రైల్వే లైన్ ప్రాజెక్టుకు 2001లో ఆమోదం లభించినట్లు మంత్రి తెలిపారు. నాటి అంచనాల ప్రకారం 2009 మార్చి నాటికి ఇది పూర్తి కావలసి ఉంది. నిధుల కొరత, అటవీ భూముల సేకరణలో జరిగిన అసాధారణ జాప్యం కారణంగా ఈ ప్రాజెక్ట్ 216 నెలలు ముందుకు కదలలేదు. తాజాగా 2500 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2027 మార్చి నాటికి కోటిపల్లి-నర్సపూర్ రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే శాఖ కసరత్తు చేస్తోందని మంత్రి వెల్లడించారు.

### ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపర్చడమే జగన్ ధ్యేయం

ప్రజలు తమచుట్టూ జరుగుతున్న అభివృద్ధిని, అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను గమనించాలని కోరారు. ప్రజల బ్రతుకులు బాగుపడాలంటే, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఉండాలన్నారు. వంగర గ్రామంలో సచివాలయ భవనం పూర్తి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ భవనం పూర్తి అయితే, గ్రామానికి మరింత మెరుగైన సేవలు అందుతాయని సూచించారు. గ్రామంలోని పిల్లలందరినీ బడికి పంపించాలని, డ్రాపౌట్స్ లేకుండా చూడాలని కోరారు.

జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయడం ద్వారా, ప్రజల కళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని చెప్పారు. ఈ మూడేళ్లలో కేవలం మండలంలోని మహిళా సంఘాలకే, వైఎస్ఆర్ ఆశరా పథకం క్రింద సుమారు రూ.16కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజలంతా ఆర్థికంగా బలోపేతం కావాలని, సుఖఃసంతోషాలతో ఉండాలన్న ఉద్దేశంతో, ముఖ్యమంత్రి పలు పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు వలంటీర్లను, గృహ సారథులను నియమించడం జరిగిందన్నారు.

రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి పాలవలస విక్రాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఆర్డిఓ అప్పారావు, శ్రీకాకుళం జెడ్పి వైస్ ఛైర్మన్ జగన్మోహనరరావు, జెడ్పిటిసి కరణం రాధ, ఎంపిపి ఉత్తరావల్లి సురేష్ ముఖర్జి, తాశిల్దార్ ఐజాక్, ఎంపిడిఓ వి.శ్రీనివాసరావు, పలువురు మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడలో స్పందనకు 306 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సంతృప్తికరంగా ఉండేలా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా..జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో కె.శ్రీధర్రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డీప్యూటీ కలెక్టరు కె. మనోరమ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 306 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తూ అర్జీలు పరిష్కారమయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గంజాయి సాగు పూర్తిగా నిర్మూలించే దిశలో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో బాగంగా గంజాయి సాగుకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించి గతంలో గంజాయి సాగు చేసిన రైతులను, మావోఇస్టులను ప్రత్యామ్నాయ పంటల ద్వారా ఆర్థికంగా లబ్ధి చేకూర్చటానికి ప్రణాలికలు సిద్ధం చేస్తున్నారు. సోమవారం కలక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి సతీష్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలంలో గ్రామం ప్రాతిపదికన లబ్దిదారు పేరు వేయదలచిన పంట, విస్తీర్ణం తదితర వివరాలతో కార్యా చరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, డ్వామా ఎపిడిలు పోలీస్ సహకారంతో కమిటీగా ఏర్పడి సంతకాలు చేసి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పెద్ద మండలాలలో కనీసం కోటి రూపాయలు, చిన్న మండలాలలో రూ. 50 లక్షలకు తక్కువ కాకుండా ప్రతిపాదిన్చాలన్నారు. వర్షా కాలం ప్రారంభం కానున్నందున వచ్చే నెల 10వ తేదీలోగా ప్రతిపాదనలు పంపాలని పంపాలని సూచించారు. డ్వామా ఎపిఓలు రైతులకు అవసమైన పంటలకు సంభందించి ఆయా ప్రాంతాల వాతావరణ, భూసార పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఒక సెల్ఫ్ అఫ్ వర్క్స్ తయారు చేయాలాని, ఆయా ప్రాంతాల రైతులకు అవగాహన కల్పించి సాగుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏజన్సీ ప్రాంతాలలో వేగంగా పెరిగే మోరింగా, జీడి పప్పు, స్వీట్ ఆరంజ్, జామ, సపోటా, సీతాఫలం, జామూన్ తదితర పంటలను వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పంటలు వేసే వారు వ్యక్తిగతంగా లేదా బృందాల వారిగా కూడా వేసుకోవచ్చని సూచించారు. నర్సరీలను కూడా ఏర్పాటు చేయాలని, నర్సరీల ద్వారా సరఫరా చేసే మొక్కల నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. ఇప్పటికే రాజ్మా, కాఫీ పంటలకు ప్రబుత్వ ప్రోత్సాహం లభిస్తోందని, గంజాయి ప్రత్యామ్నాయ పంటలను ఎన్ఆర్ఈజిఎస్ తో అనుసంధానించి ప్రోత్సాన్ని అందిస్తామని కలక్టర్ చెప్పారు. సరండర్ ఐన మావోయిస్టులు, పివిటిజిలు, మావోయిస్టు భాదితులు, గంజాయి సాగు మానివేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ, వివిధ అంచనాల ప్రకారం సుమారు 13 వేల ఎకరాలలో గంజాయి సాగు ఉనదవచ్చని, 50 శాతం పైగా సాగును అందరి సహకారంతో పోలీస్ శాఖ నాశనం చేయడం జరిగిందిని తెలిపారు. గంజాయి నాశనం అంటే వారి ఆర్థిక పరిస్థితిని నాశనం చేసినట్లేనని, అందువల్ల వారి జీవనోపాధికి గంజాయి సాగుకు ప్రత్యామ్నాయ పంటలను అందించాల్సిందేనని స్పష్టం చేసారు. ఆపరేషన్ పరివర్తన్ క్రింద గంజాయి సాగు చేసే రైతులకు అవగాహన కల్పించటం, వారికి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టెన్సెస్, యాక్ట్, క్రింద నోటీసులు ఇవ్వటం, గంజాయి సాగు ద్వంశం చేయటం తదితర కారణాల వల్ల రెండు వేల ఎకరాలకు పైగా భూములలో గంజాయి సాగు చేయటం పూర్తిగా మానివేసారని తెలిపారు. గత ఏడాది ఏడు వేల పైగా ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను ఇచ్చామని, ఈ ఏడాది కూడా ప్రత్యామ్నాయ పంటలకు పోలీస్ శాఖ నుండి అన్ని రకాలుగా సహకరిస్తామని ఎస్పి స్పష్టం చేసారు. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడమే వారికి న్యాయం చేసిన వారం అవుతామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి కోరారు.

ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం నుండే ఈ కార్యక్రమాలు చేపట్టాలని, సీజన్ దాటితే ఉపయోగం ఉండదని, ఈ విషయాన్ని గుర్తించి సంబంధిత సిబ్బంది, అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సుమారు లక్ష పైగా ఎకరాలకు అటవీ హక్కులు కల్పించామని, వారిని కూడా ఈ పథకం క్రింద లబ్ధి కల్పించాలని కోరారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను గుర్తించి వ్యవసాయనుకూలంగా అభివృద్ధి చేయాలని సూచించారు.

ఈ జూమ్ సమావేశంలో కలక్టరేట్ నుండి శిక్షణా కలక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, మండలాల నుండి జిల్లా వ్యవసాయాదికారి బి.ఎస్.ఎస్. నంద్, జిల్లా ఉద్యానాదికారి రమేష్ కుమార్, డ్వామా పిడి రమేష్ రామన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళ, బుధవారాల్లో 63 దేశాల ప్రతినిధుల అంతర్జాతీయ మౌలిక సదుపాయాల సదస్సు

**విజయవాడ, (పీఐబీ):** మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం 2023 మార్చి 28,29 తేదీల్లో విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) లో జరగనున్నది. సమావేశానికి జీ-20 సభ్యదేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థలకు చెందిన దాదాపు 63 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరవుతారు. అధ్యక్ష హెూదాలో పూణే లో 2023 జనవరి నెలలో మౌలిక సదుపాయాల రంగంపై భారతదేశం నిర్వహించిన వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశంలో చర్చించిన అంశాలను మరోసారి 2వ సమావేశంలో ప్రతినిధులు చర్చిస్తారు.

మౌలిక సదుపాయాల రంగానికి అవసరమైన పెట్టుబడుల సమీకరణ, మౌలిక సదుపాయాలను ఒక ఆస్తిగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, మౌలిక సదుపాయాల రంగానికి పెట్టుబడులు ఆకర్షించడానికి వినూత్న విధానాలు రూపొందించడం లాంటి అంశాలు మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చకు వస్తాయి. మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ తీసుకున్న నిర్ణయాలను జీ-20 ఫైనాన్స్ ట్రాక్ పరిశీలించి మౌలిక సదుపాయాల రంగం అభివృద్ధికి అమలు చేయాల్సిన చర్యలు ఖరారు చేస్తుంది.

జీ-20 దేశాలకు భారతదేశం జీ-20 అధ్యక్ష హెూదాలో 'ఒక ప్రపంచం, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు' నినాదంతో పని చేయాలని పిలుపు ఇచ్చింది. దీనికి అనుగుణంగా జీ-20 మౌలిక సదుపాయాల రంగానికి సంబంధించి కార్యక్రమం రూపొందింది. పట్టణ ప్రాంతాల్లో సుస్థిర సంపూర్ణ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి అమలు చేయాల్సిన చర్యలను చర్చల ద్వారా రూపొందించాలన్న లక్ష్యంగా వర్కింగ్ గ్రూప్ సమావేశం జరుగుతుంది.

భారతదేశం అధ్యక్షతన మౌలిక సదుపాయాలపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసే అంశంపై వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం ప్రధానంగా దృష్టి సారిస్తుంది. 'రేపటి నగరాలకు ఆర్థిక వనరులు సమకూర్చడం: సమగ్ర, సంపూర్ణ, సుస్థిర అభివృద్ధి సాధించడం' అనే అంశానికి సమావేశంలో ప్రాధాన్యత ఇస్తారు. 2023 మౌలిక సదుపాయాల ప్రణాళికలో పొందుపరిచిన అంశాలు కూడా సమావేశంలో చర్చకు వస్తాయి.

రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో పాల్గొనే ప్రతినిధులు అధికార సమావేశాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తారు. విశాఖపట్నం వారసత్వం, ప్రకృతి అందాలు ప్రతినిధులు తెలుసుకోవడానికి వీలు కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మార్చి 27న ప్రతినిధుల కోసం విహార యాత్ర ఏర్పాటు చేశారు.

ప్రధాన సమావేశానికి సమాంతరంగా మౌలిక సదుపాయాల సంబంధిత అంశాలను చర్చించడానికి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ హబ్ సహకారంతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. సమావేశానికి యుఎస్ డి ఫై, ఓఈసీడీ , ఐఎంఎఫ్, ఏబిడి, ఈబిఆర్డి లాంటి ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరవుతారు.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వం, ఆంధ్ర రుచులు ప్రతినిధులకు పరిచయం చేయడానికి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. విందు చేస్తూనే చర్చలు సాగించేలా రాత్రి విందు ఏర్పాటు చేస్తారు.

29వ తేదీన ప్రతినిధులు కోసం సముద్ర తీరంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తారు. దీనిలో ప్రతినిధులకు యోగ,ధ్యానం, సాత్విక ఆహారం పరిచయం చేస్తారు.

రెండు రోజుల సమావేశాలు ముగిసిన తర్వాత మార్చి 30న ప్రతినిధుల కోసం సామర్థ్య అభివృద్ధి వర్క్ షాప్ జరుగుతుంది. వర్క్ షాప్ లో కొరియా, సింగపూర్ దేశాలకు చెందిన నిపుణులు పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అమలు చేయాల్సిన ఉత్తమ విధానాలపై ప్రసంగిస్తారు.

జీ-20 సమావేశాల నిర్వహణకు ముందు ప్రజల భాగస్వామ్యంతో స్థానిక యంత్రాంగం పాఠశాలల్లో నమూనా జీ-20 సదస్సు, జీ-20 మారథాన్ నిర్వహించారు. ' నగరాల్లో ప్రైవేట్ ఆర్థిక వనరుల సమీకరణ' అనే అంశంపై ఆర్థిక వ్యవహారాల శాఖ, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో మార్చి 22,23 తేదీల్లో రెండు రోజుల ప్రాంతీయ వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ లో మున్సిపల్ కమిషనర్లు,మేయర్లు, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా, ఛత్తీస్గఢ్, ఒడిశా రెండు కేంద్రపాలిత ప్రాంతాలైన లక్షద్వీప్, పుదుచ్చేరి లకు చెందిన దాదాపు 70 ప్రతినిధులు హాజరయ్యారు. . వినూత్న ఆలోచనలు , సమిష్టి కృషితో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలన్న లక్ష్యంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ జీ-20 మౌలిక సదుపాయాల రంగం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది.

### పంచాంగం

మంగళవారం 28-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : శు. సప్తమి రా. 08.00 |
| నక్షత్రం | : మృగశిర సా. 07.07 |
| వర్జ్యం | : తె. 04.12 ల 05.56 |



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## ఆధార్ అప్ డేషన్ చేయించుకోండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఆధార్ కార్డు తీసుకుని గత పది ఏళ్లుగా ఎటువంటి లావా దేవీలు జరగని వారు తప్పనిసరిగా అదార్ అప్ డేషన్ చేయించుకోవాలని జివిడబ్ల్యువి ఇంచార్జ్ మరియు సిపిఒ ఆర్.ఎస్. పట్నాయిక్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పాడేరు డివిజన్లో ఉన్న గ్రామ సచివాలయంలలో ఆధార్ క్యాంప్ లో పాల్గొంటున్న ఆధార్ ఆపరేటర్లకు, సూపర్వైజర్లకు శనివారం పాడేరు ఎంపీడీవో గారి కార్యాలయంలో ట్రెనింగ్ నిర్వహించడం జరిగినది. రాష్ట్ర ప్రతినిధి గిరిధర్ గారు తో ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్నాయిక్ మాట్లాడుతూ జిల్లాలో 3,59,580 మంది జనాభా ఆధార్ అప్డేట్ చేసుకోవాలసి ఉన్నందున, 73 సెంట్రల్ ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం గ్రామ సచివాలయంలలో జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఆదార్, జివిడబ్ల్యువి, ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్లు వెంకట్, సునీల్, రమేష్ నాయుడు, ఆధార్ ఆపరేటర్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎస్పీచే స్పందన



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో కొనసాగుతున్న సోమవారం స్పందన కార్యక్రమం. అర్జీదారుల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబు ఐపిఎస్. ఫిర్యాదులపై సత్వర చట్టపరమైన చర్యలకై సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు ఆదేశాలు ఇస్తున్న ఎస్పి.. అక్షయ పాత్ర ఫౌండేషన్, కాకినాడకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ శ్రీ స్వామి సంయుక్త తోడ్పాటుతో అర్జీదారులు మరియు వారి సహాయకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మరియు పోలీసు ఉన్నతాధికారులు.

## హాస్టల్ కాంప్లెక్స్ మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోటలో ఉన్న సమగ్ర సంక్షేమ వసతి గృహాల సముదాయానికి చేపట్టిన మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన హాస్టల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ భవన సముదాయాన్ని మరమ్మతులు, అభివృద్ధి చేయడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద లారెస్ కంపెనీ రూ. 50 లక్షలు అందించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీని అభినందించారు. సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ ఎస్టి సంక్షేమ శాఖలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న బాలికల వసతి గృహంలో 400 మంది విద్యార్థినిలకు వసతి కల్పించే వీలుందని, ప్రస్తుతం 346 మంది విద్యార్థులు చదువు కుంటున్నారని తెలిపారు. ఇద్దరు హాస్టల్ సంక్షేమ అధికారులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లారెస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సి. నరసింహారావు, హెచ్.ఆర్. రామకృష్ణ, డిడి సోషల్ వెల్ఫేర్ అజయ్ బాబు, డిడి బీసీ వెల్ఫేర్ రాజేశ్వరి, ఏబీసీడబ్ల్యూవో సురేష్, సత్యవతి హాస్టల్ వార్డెన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వి-శాఖ సమాచారమ్

మంగళవారం 28-03-2023


## గోవా ఇంక్విజిషన్

1560 - 1820 వరకు గోవాలో గోవా ఇంక్విజిషన్ అమలు అయ్యింది. అంటే దాదాపు 260 సంవత్సరాలు అని మాట ! గోవా ఇంకివిజిషన్ లోని ముఖ్యమైన విషయాలు ఇవి !

1. గోవాలో సంస్కృతం, మరాఠి, కొంకణి భాషలో ఉన్న సాహిత్యాన్ని, హిందూ మత గ్రంధాలని అగ్గిలో వేసి తగలబెట్టడం !

2. హిందువుల కుటుంబాల్లో బిడ్డ యొక్క తల్లి కానీ తండ్రి కానీ ఎవరైనా ఒకళ్ళు చనిపోతే చాలు, ఆ పిల్లల్ని చర్చి, పాస్టర్ వాళ్ళు తీసుకొని వాళ్లని క్రైస్తవ మతంలోకి మారుస్తారు. కొన్నిసార్లు వాళ్ళ కుటుంబ ఆస్తిని కూడా చర్చ్ వాళ్ళు జప్తు చేసుకునేవారు.!

3. గ్రామంలో ఉండే అధికారులు అందరూ క్రైస్తవులే ఉండాలి, హిందువులు గ్రామ అధికారులుగా ఉండడానికి అనర్హులు !

4. గ్రామ సభలలో నిర్ణయాలు తీసుకునే అధికారం హిందువులకు లేదు ! నిర్ణయాలు తీసుకునే అధికారం కేవలం క్రైస్తవులకు, క్రైస్తవ మతంలో వారికి మాత్రమే ఉండేది !

5. కోర్టులో హిందువులు చెప్పే సాక్ష్యం చెల్లదు, క్రైస్తవులకు మాత్రమే సాక్ష్యం చెప్పే అధికారం ఉంది, వాళ్ళు చెప్పిన సాక్ష్యము చెల్లుతుంది !

6. ఎక్కడైనా సరే హిందువుల గుడి, మందిరాలు ఉంటే వాటిని వెంటనే కూల్చేయాలి ! గుడిని కూల్చి వాటి స్థానంలో చర్చిలు కట్టుకునేవారు !

7. హిందువులు హిందు దేవతా విగ్రహాలను కలిగి ఉండడం పెద్ద నేరం ! హిందువులు ఇంట్లో విగ్రహాలు పెట్టుకుంటే వాళ్ల ఆస్తి, డబ్బు అంతా చర్చి వాళ్ళు వచ్చి తీసుకెళ్లిపోతారు. హిందువులు వారి పండగలు, శుభకార్యాలు జరుపుకోకూడదు !

8. గోవా ప్రజలు అందరూ వాళ్ళ మాతృభాష అయిన కొంకణి మాట్లాకూడదు, అందరూ ఖచ్చితంగా పోర్చిగీసు భాష మాత్రమే మాట్లాడాలి !

9. ఫ్రాన్సిస్ జేవియర్ హిందువుల్ని ఉద్దేశించి ఇలా అన్నాడు "హిందువులు జాతి అపవిత్రమైన జాతి. వారు నల్లగా ఉంటారు, అసహ్యంగా ఉంటారు. హిందువులు పూజించే విగ్రహాలు దెయ్యాలు. వాటినుండి నూనెతో కూడిన అసహ్యమైన వాసన వస్తుంది".

10. పోర్చుగీసువారు చెప్పినట్టు క్రైస్తవ మతంలోకి మారకపోతే హిందువుల్ని రకరకాల చిత్రహింసలు పెట్టేవారు. వాటిలో ముఖ్యంగా హిందువుల్ని బతికి ఉండగానే మంటల్లో వేసి కాల్చేయడం. బతికుండగానే చర్మము వలిచేయటం. మర్మాంగాలలోకి పదునైన వస్తువులతో గాయాలు చేయటం. ఈటెలతో గుచ్చి చిత్రవధ చేయడం, హిందువుల్ని తాళ్లతో కట్టి వారి నాలుక కోసేయటం. కళ్ళలో కాల్చిన ఇనుప చువ్వలు పెట్టి కంటిచూపు పోగొట్టడం. మతం మారని హిందువుల యొక్క పసిపిల్లల కాళ్లు చేతులు విరిచేయడం.

11. హిందువులు ఇంట్లో దేవుని విగ్రహాలు కలిగి ఉంటే కలిగి ఉంటే హిందువులకి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష!

12. హిందువుల ఇంట్లో తులసి మొక్క కలిగి ఉండటం నేరం. జంధ్యం వేసుకోవడం, బొట్టు పెట్టుకోవడం లాంటివి కూడా నేరం వాటిక్కూడా జైలు శిక్షలు ఉన్నాయి !

13. విసరి ఆంటోనియో డి నోరహ అనే పాస్టర్ గోవా ఇంక్విజిషన్ లో భాగంగా ఓ కొత్త చట్టం చేశాడు. ఆ చట్టం ప్రకారం హిందువుల దేవాలయాలను మూసివేయాలి. కొత్త దేవాలయాలు కట్టకూడదు. పాత దేవాలయాలకి మరమ్మతులు చేయకూడదు. అలాగే హిందు దేవాలయాల్లో వుండే బంగారం మరియు డబ్బు చర్చ్ ఆధీనంలోకి రావాలి !

14. 1620 లో అదే పాస్టర్, హిందువులు పెళ్లి చేసుకోవడం నేరం, వాళ్లు క్రైస్తవం స్వీకరిస్తే పెళ్లి చేసుకోవాలి లేదంటే వాళ్లు జీవితాంతం ఒంటరిగా మిగిలి పోవాలి అనే చట్టం చేశాడు. దానివల్ల మతం మారని హిందువులు పిల్లలు లేక అంతరించిపోతారు అని అతడి ప్లాన్.

15. ఈ గోవా ఇంక్విజిషన్ చట్టంలో పైన చెప్పబడిన ఘోరాలు దాదాపు 300 సంవత్సరాల పాటు హిందువుల మీద జరిగాయి.

ఈ క్రూరమైన చట్టము వల్ల వేలాదిమంది హిందువులు బలవంతంగా క్రైస్తవ మతంలోకి మార్చి వేయబడ్డారు. వేలాదిమంది హిందువులు సజీవదహనానికి, మరణశిక్షకు గురయ్యారు. మరి కొంతమంది తమ ఇల్లు ఆస్తి కోల్పోయారు. వేలాది హిందూ మందిరాలు గుడిలు కూల్చబడ్డాయి !

16. మరికొంతమంది హిందువులు ఈ క్రైస్తవ మతోన్మాదులు పెడుతున్న ఈ హింస తట్టుకోలేక గోవా వదిలిపెట్టి, గర్భగుడిలోని దేవుని విగ్రహం పట్టుకుని వేరే ప్రాంతానికి వలస వెళ్ళిపోయేవాళ్లు!

ఇప్పటికి మనం గోవా లో గమనిస్తే ఆ చర్చ్ ల పునాదులు హిందువుల సమాదులు మీద, దేవాలయాలని కూల్చి కట్టిన చర్చ్ లు ఎన్నో కనిపిస్తాయి!

## పట్టణంలో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం రాట ప్రతిష్ట కార్యక్రమం





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 30 న శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో పలు రామాలయాల్లో సోమవారం కళ్యాణరాట ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా ఆలయ నిర్వాహకులు తరలించారు. స్థానిక సంత బయల శ్రీ పెద్దరామస్వామి దేవస్థానంలో కళ్యాణరాట ప్రతిష్ట కార్యక్రమం మాజీ మంత్రి, వై. సి. పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు సతీమణి దాడి పద్మావతి , కుమారుడు వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ల చేతుల మీదుగా మేళతాలాలతో ముత్తైదువుల నడుమ ఘనంగా నిర్వహించారు శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైసిపి నాయకులు కొణతాల భాస్కర్ మల్ల రాజా తదితరులు పాల్గొన్నారు. దిబ్బ వీధి శ్రీ సీతారామ దేవాలయం లో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా రాముల వారి పెళ్లికి పసుపు ముహూర్తం ఘనంగా నిర్వహించారు, అనంతరం రాట ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దాడి భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లపు సత్యనారాయణ, గోవిందా కొణతాల సోమేశ్వరరావు, కాండ్రేగుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మెయిన్ రోడ్ లో చేపల బజార్ వద్దనున్న రామాలయంలో శ్రీరామనవమి కళ్యాణలరాట ప్రతిష్ట ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కొణుతుల నారాయణరావు, సత్తివాడు దుర్గారావు, కుంచా చిన్ను ,కామదేనువు జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దేవుని గుమ్మం శ్రీ రామాలయంలో బొలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు సందర్భంగా రాములవారి కళ్యాణ రాట ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

## ఫార్మాసిటీలో అనధికార గ్రావెల్ తవ్వకాలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో అనాధకార గ్రావెల్ తవ్వకాలు. రెండు రోజుల నుంచి అర్ధరాత్రి సమయములో తరలిస్తున్నారు. ఐలాభవంతి ఆనుకొని ఉన్న ఏపీఐఐసీ ఖాళీ స్థలాల్లో గుట్టుచప్పుడు కాకుండా జెసిపి యంత్రాల సహాయంతోను ట్రాక్టర్లతోనూ గ్రావెల్ తరలిస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజల విమర్శన..అనాధికార గ్రావెల్ ను సీయాంక్ ఫార్మా నూతన సైట్ లోకి తరలించి లక్షల్లో సొమ్ములు చేసుకుంటున్న అక్రమార్కులు. చోద్యం చూస్తున్న పోలీస్ రెవిన్యూ ఏపీఐఐసీ అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని స్థానికుల కోరుతున్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రైతు,వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, వృత్తిదారులు సోమవారం ఫార్మసిటీలో గోడ పత్రికను సిఐటియు ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మిక రైతు హక్కులకై మార్చ్ టు పార్లమెంట్లో పాల్గొనండి అని పిలుపునిచ్చారు మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించండి చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా రైతు కార్మికులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనిజయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు కనీస పెన్షన్ 10000 రూపాయలు ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, టైం స్కేల్ స్కీమ్ వర్కర్ల, డైలీ వేజ్, కంటిన్జెంట్ ఉద్యోగుల కార్మికుల రెగ్యులరేషన్, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలి.. కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలి, కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలి. విద్యుత్ సవరణ బిల్లు 20 22 రద్దు చేయాలి. ఎరువులు సబ్సిడీని పెంచాలి. చట్టానికి బడ్జెట్లో రెండు లక్షలు కోట్లకు పెంచాలి.

పట్టణాలకు విస్తరింపు చేయాలి, కుటుంబానికి 200 రోజులు పని 600 రూపాయలు వేతనం ఇవ్వాలి.. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తించి భరోసా, పరిహారాలు ఇవ్వాలి. నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలి, ప్రజా పంపిణీ కి మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలి. 14 రకాలు నిత్యవసర వస్తువులు సబ్సిడీ ధరలతో అందించాలి.ప్రభుత్వ రంగ సంస్థలో ప్రైవేటీకరణ ఆపాలి, మౌంటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలి.. అటవి హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి గని శెట్టి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే పోతినాయుడు, పి చిన్నారావు, కే ఎంకు నాయుడు, ఏ రాజా, కె ధారబాబు, సత్తిబాబు, పెంటారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



పరవాడ, (విశాఖ సమాచారమ్): కీర్తిశేషులు రాజాన పైడయ్య నాయుడు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు పూడి మడక వారి విగ్రహం వద్ద సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ జీకే పితాంబరం, దంత వైద్య నిపుణులు దేవేంద్ర జోగినాయుడు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనలో సుమారు 1000మంది పాల్గొని. ప్రసాదం స్వీకరించారు. రిక్షా కార్మికులకు. ఉచితముగా దుస్తులను అందజేశారు.

## కీర్తిలాల్స్ ఫరెవర్‌మార్క్ అడిగై కలెక్షన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారత దేశంలో అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల బ్రాండ్ కీర్తిలాల్స్, డి బీర్స్ ఫరెవర్ మార్క్ వజ్రాలతో రూపొందించిన అడిగై కలెక్షన్‌ను అందిస్తోందని కీర్తిలాల్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ తెలిపారు. ఈ సేకరణ దక్షిణ భారతీయ సంప్రదాయానికి గుర్తుగా ఉందన్నారు. అడిగై కలెక్షన్‌లో 18కేటీ, 22కేటీ బంగారంతో రూపొందించిన, డి బీర్స్ ఫర్ఎవర్‌మార్క్ వజ్రాలతో డిజైన్ నెక్లెస్‌లు ఉన్నాయన్నారు. రాబోయే వివాహాలు, పండుగల సీజన్‌కు ఈ సేకరణ సరైనదన్నారు. ఇవి కీర్తిలాల్స్ నైపుణ్యం కలిగిన కళాకారులచే శ్రద్ధతో రూపొందించిన కళాఖండం అన్నారు.

అడిగై కలెక్షన్ సౌత్ ఇండియన్ జ్యువెలరీకి ఉన్న గొప్ప వారసత్వానికి నిదర్శనమన్నారు. సంప్రదాయ అడిగైని స్ఫూర్తిగా తీసుకుని కాంటెంపరరీ టచ్‌ని జోడించి తయారు చేశామన్నారు. ఇది ఆధునిక కాలపు మహిళలకు సంబంధించినదన్నారు. ఈ సేకరణ సంప్రదాయం, శైలి సంపూర్ణ సమ్మేళనం అన్నారు. డీ బీర్స్ ఫరెవర్ మార్క్ తో మా భాగస్వామ్యం అద్భుతమైనదన్నారు. అడిగై కలెక్షన్‌లో ఆధునిక ట్విస్ట్‌తో దక్షిణ భారత సంప్రదాయాన్ని జరుపుకునే అద్భుతమైన డిజైన్‌లు ఉన్నాయన్నారు. ఇవి మా నిపుణులైన కళాకారులచే డి బీర్స్ ఫర్ఎవర్‌మార్క్ వజ్రాలతో అత్యున్నత నాణ్యత, నైపుణ్యం కలిగిన వజ్రాలతో రూపొందించబడ్డావన్నారు.

## స్థానిక ఎంపీపీ పాఠశాల వద్ద యు. టి.ఎఫ్ సర్వసభ సమావేశం



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో స్థానిక ఎంపీపీ పాఠశాల నందు రావికమతం మండల యు.టి. ఎఫ్. సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా , ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాళింగ సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (UTF) విశేషంగా కృషి చేస్తుందని, ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరంతరం ప్రతిఘటిస్తూ సి.పి.ఎస్. రద్దు కోసం నిరంతర పోరాటాలు చేస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయులంతా యుటిఎఫ్ చేసే ఉద్యమాలలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న వినాశక చర్యలను ఖండించాలని కోరారు. ఉపాధ్యాయులకు బకాయిపడ్డ డి.ఎ. బకాయిలు వెంటనే విడుదల చేసి, పి.ఆర్. సి. వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రావికమతం మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎంపికకు ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా కె.సతీష్ వ్యవహరించారు. రావికమతం మండల యుటిఎఫ్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా పోలిన అప్పారావు, సహాధ్యక్షులుగా బి.అప్పలనాయుడు, కె.గౌరి, ప్రధాన కార్యదర్శిగా ఎమ్.శివశ్రీ, కోశాధికారిగా శ్రీమతి మట్టా అప్పారావు, కార్యదర్శులుగా . జి.నాగేశ్వరరావు, బి.ఎర్రయ్య. రాజేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఏ. కోటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్స్ గా యు.వి.రమణమూర్తి,కె.శ్రీను జి.శ్రీను గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తదనంతరం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, సంఘ నియమనిబంధనలు పాటిస్తామని, అన్యాయాలను, అక్రమాలను సహించమని, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. మండలంలో ఉన్న ఉపాధ్యాయుల హక్కుల కొరకు, సమస్యల పరిష్కారం కొరకు, విద్యాభివృద్ధి పెంచుటకు యు.టి.ఎఫ్. కృషిచేస్తుందని తెలియజేశారు.

## అక్షయ పాత్ర నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, అక్షయపాత్రను రద్దు చేయాలని, ఏప్రిల్ 5 చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) విశాఖజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగదాంబ సిఐటియు ఆఫీసులో జిల్లా సదస్సు నిర్వహించాం. ఈ సదస్సులో మిడ్డేమిల్ జిల్లా నాయకులు జి. మంగశ్రీ, భవానీ, పి.రమణమ్మ, వెంకీయమ్మ, వెంకటలక్ష్మి, కన్నతల్లి, గౌరి తదితరులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి ముఖ్యవక్తగా హాజరైయారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రాగిజావ వండి, సరఫరా చేయమని ఇచ్చిన ఆదేశాలను అక్షయపాత్ర సంస్థవారు అమలు చేయటం లేదు. అక్షయపాత్ర వున్న చోట మధ్యాహ్న భోజన పథకం కార్మికులే రాగిజావ వండుతున్నారు. ప్రభుత్వం పాత్రలు, గ్యాస్ సరఫరా కూడా చేయకుండా రాగిజావను వండిస్తున్నది. మేము యూనియన్‌గా రాష్ట్ర ప్రభుత్వం అక్షయపాత్రను మొత్తానికి రద్దు చేసి మొత్తం వంటను కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే జగనన్న గోరుముద్ద క్రింద ఇచ్చిన మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.

పాఠశాలలో నియమించిన పారిశుద్ధ్య కార్మికురాలికి 6వేల రూ?లు వేతనం ఇస్తున్నారు. వాచ్‌మెన్‌లకు 6వేల రూ?లు వేతనం ప్రకటించారు. వాలంటీర్లలకు 5వేల రూ?లు వేతనం ఇస్తున్నారు. విద్యార్థులకు వేడివేడిగా వండిపెట్టి వాళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుతున్న మధ్యాహ్న భోజనపథకం కార్మికురాలికి కేవలం 3వేల రూ?లు వేతనం మాత్రమే ఇస్తున్నారు.

గ్యాస్ ధర విపరీతంగా పెరగడం, సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో మెనూ చార్జీలు పెంచాలి. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. నాణ్యమైన గుడ్లులు సరఫరా చేయాలి. కుళ్ళిన గుడ్లులను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. శనివారం రాగిజావ, చెక్కర పొంగలి, పప్పుచారు, ఆకుకూర అన్నంగా వున్న మెనూ మార్చి పని భారం తగ్గించాలి. పాఠశాలల్లో స్థానికంగా వున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం. అలాగే కనీసవేతనం 26వేల రూ.లు అమలు చేయాలని, స్కీమ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని, కనీస పెన్షన్ 10వేల రూ?లు ఇవ్వాలని కోరుతూ జరిగే ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులంతా బయలుదేరాలని పిలుపునిస్తున్నాం.

# స్పందనకు 110 ధరఖాస్తులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, డి.ఆర్.డి.ఎ .అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అప్పలనాయుడు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు 110 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి.

అర్జీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

జియ్యమ్మ వలస మండలం అర్నాడవలస గ్రామానికి చెందిన ఎం.సురేష్ మా గ్రామానికి రోడ్డు సౌకర్యం లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మా గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని కోరారు.

పార్వతిపురం మండలం బాలగుడబ గ్రామంలో లంకెల చెరువు మీద ఆధారుపడి కొన్ని సంవత్సరాలుగా గ్రామ రైతులు జీవనం సాగిస్తున్నామని, లంకెల చెరువు ఆక్రమణ దారుల నుండి కాపాడి ఆయుకట్టుదారులకు నీటి సదుపాయం కల్పించాలని జె.ప్రసాద్,ఇతరులు దరఖాస్తు అందజేశారు.

పెదమరికి పంచాయతీ నిధులు దుర్వినియోగపరిచిన పంచాయితీ కార్యదర్శి, సర్పంచులతో రికవరీ కట్టించి వారి పైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

జియ్యమ్మవలస మండలం బొమ్మిక గ్రామ రైతుల యొక్క దాన్యం కొనుగోలు చేయాలని ఎం.అప్పలనాయుడు,రైతులు కోరారు.

కొమరాడ మండలం మార్కండపుట్టి గ్రామానికి చెందిన జి.గంగ గత రెండు సంవత్సరాలుగా తమ కుమార్తెకి అమ్మబడి అందడం లేదని వినతి పత్రం సమర్పించారు.

పార్వతీపురం పట్టణానికి చెందిన ఎం.రమేష్ వరహాల గడ్డను ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములలోనికి ప్లాస్టిక్ చెత్త,మున్సిపాలిటీ డ్రైనేజ్ చెత్త చేరడం వలన ఎటువంటి వ్యవసాయం చేయలేకపోతున్నామని అర్జీ అందజేశారు.

కొమరాడ మండలం కందివలస గ్రామానికి చెందిన పి.లక్ష్మయ్య మా గ్రామంలో కాలువల మురికి నీరు వలన అనారోగ్యానికి గురవుతున్నామని,కాలువలు పూడిక తీయవలసిందిగా కోరారు.

జియ్యమ్మవలస మండలం దంగభద్ర గ్రామం అంగనవాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు ప్రభుత్వం వారు ఇచ్చే పాలు,గుడ్లు ఇవ్వడం లేదని వారి పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్.ఉపేంద్ర దరఖాస్తు అందజేశారు.

మక్కువ మండలం బీరుమాను గ్రామానికి చెందిన సిహెచ్.ఉత్తర నంద గ్రామం నుండి బీరుమాను గ్రామం వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా కోరారు.

కొమరాడ మండలం మార్కండే పుట్టి గ్రామంలో చదువుకునే విద్యార్థులు చాలా మంది ఉన్నారని మా గ్రామానికి డిజిటల్ లైబ్రరీ మంజూరు చేయాలని మరియు అకాల వర్షాల కారణంగా అరటి పంట సాగు చేస్తున్న రైతులకు నష్టం కలిగిందని గ్రామ సర్పంచ్ జె.ఇందిరమ్మ,గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 104 వాహనాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి



**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాకు కేటాయించిన పదకుండు 104 వాహనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర సోమ వారం ప్రారంభించారు. ఈ మేరకు సాలూరులో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 104 వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. కదలలేని స్థితిలో ఉన్న వ్యాధిగ్రస్తులకు కూడా మంచి వైద్య సేవలు అందించుట జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఆసుపత్రుల్లో ఆధునాతన వైద్యం అందించడంతో పాటు ఫ్యామిలీ డాక్టరు విధానం అమలు చేస్తూ ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. కదలలేని స్థితిలో ఉన్న వారికి ఇంటి వద్దకే వైద్యులు వస్తున్నారని చెప్పారు. వైద్య రంగంలో మంచి ప్రమాణాలు నెలకొల్పుటకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.104 వాహనాలతో వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు గణనీయంగా మెరుగు పడిందని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో ఓ.పి రోజుకు మూడు వందల వరకు పెరిగిందని ఆయన చెప్పారు. కొత్తగా ప్రారంభించిన పదకొండు 104 వాహనాలతో సహా మొత్తం 30 వాహనాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, 104 నోడల్ అధికారి డా.వినోద్ కుమార్, వైద్య శాఖ అధికారులు డి.వి.రమణ, ఏ.శ్యామ్ కుమార్ జిల్లా మేనేజర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. పాచిపెంట మండల కేంద్రంలో సోమ వారం జరిగిన వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వై.ఎస్.ఆర్ ఆసరా, జగనన్న చేయూత తదితర పథకాలు ప్రభుత్వం అమలు చేస్తూ మహిళల ఆర్థిక ప్రగతికి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. అనేక మంది మహిళలు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారని, కొంత మంది గొర్రెలను కొనుగోలు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకుంటున్నారని ఆయన చెప్పారు. కుటుంబాలను ఆర్థికంగా ముందుకు నడిపించడం వలన అన్ని రంగాల్లో ప్రగతి వస్తుందని ఆయన పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమం క్రింద మూడవ విడతలో జిల్లాలో 16,646 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,83,077 మంది సభ్యులకు రూ.94.18 కోట్లు ఆసరా నిధులు జమ అయ్యాయన్నారు. సాలూరు నియోజక వర్గంలో 3585 సంఘాలకు చెందిన మహిళకు రూ.16.64 కోట్లు జమ అయ్యాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఆసరా మొదటి విడతలో 16,534 సంఘాలకు చెందిన 1,86,192 మంది సభ్యులకు రూ.93.52 కోట్లు, రెండవ విడతలో 16,646 సంఘాలకు చెందిన 1,88,069 మంది సభ్యులకు రూ.94.32 కోట్లు జమ అయ్యాయన్నారు. మూడు విడతల్లో రూ.314.92 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. జిల్లాలో మహిళల స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని చర్యలు చేపడుతున్నామని అన్నారు. డి.ఆర్.డి.ఏ నేతృత్వంలో మహిళా మార్టు ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార, అనధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణ గ్రామర్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీనటి నమిత చౌదరి దంపతులు





**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** సినీనటి నమిత చౌదరి దంపతులు విశాఖలో సందడి చేశారు. ఆదర్శ్ నగర్, మధురవాడ ప్రాంతం లో ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటి నమిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో చదివినట్లు తెలిపారు. ఈ పాఠశాల క్రమశిక్షణకు, ఉన్నత విద్య, భవిష్యత్తు పునాదులకు తోడ్పడుతుందని తెలిపారు.

ఈ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరికీ అలరించాయి. ముఖ్యంగా గోదా కళ్యాణం అనే నాటకం అందర్నీ ఆకర్షించింది.

# ఆధ్యాత్మిక గురువు జిల్లెళ్ళమూడి అమ్మ జయంతి



జిల్లెళ్ళమూడి "అమ్మ" గా పేరొందిన వీరి అసలు పేరు అనసూయ. జిల్లెళ్ళమూడి అమ్మ మార్చి 28, 1923లో గుంటూరు జిల్లా మన్నవ అనే ఒక పల్లెటూరులో సీతాపతి, రంగమ్మ అనే పుణ్య దంపతులకు జన్మించారు. జిల్లెళ్ళమూడి బాపట్ల నుంచి 15 కి.మీ. దూరంలో ఉంది.

అమ్మ వేదాంత సూత్రం, ప్రపంచమంతా ఒక్కటే, ఒక్కడే దేవుడు. అమ్మ, జిల్లెళ్ళమూడిలో ప్రజలకు ఆధ్యాత్మిక విషయాలమీద ఉపదేశ ములు ఇచ్చుచుండెడివారు. భక్తులు వీరిని "అమ్మ" అని భక్తిగా పిలుస్తారు. అమ్మని మీరెవరు అనిఅడిగితే "నేను అమ్మ ని మీరు నా బిడ్డలు" అనేవారు పదమూడవ ఏట అమ్మకు మేనత్త కనకమ్మ పెద్ద కొడుకు బ్రహ్మాండం నాగేశ్వర రావుతో 5-5-1936న బాపట్లలో వివాహం జరిగింది. కాపురం బాపట్లలో పెట్టారు. నాలుగేళ్ల తర్వాత 1940లో జిల్లెళ్ళమూడికి ఆ దంపతులు చేరి అక్కడ కాపురమున్నారు. బ్రహ్మాండం నాగేశ్వరరావు తన భార్యలో ఒక దివ్య మూర్తిని చూసి, అమ్మ భక్తుడిగా మారారు. కాని, "అమ్మ" మాత్రం, తన భర్త పాద పూజ చెయ్యటం కొనసాగించారు. భక్తులు, అమ్మ భర్తను "నాన్నగారు" అని పిలుచుకునేవారు. అయన, 1981లో మరణించారు. వీరికి, ఒక కుమార్తె, పేరు హైమ. ఆమె, 1944లో జన్మించి, 1968లో మరణించారు. మొదటినుండి, "అమ్మ" తన కుమార్తె త్వరలోనే ఈ భూ ప్రపంచం వదిలి వెళ్ళిపోతుందని తెలుసుకున్నారు. ఆమె తరువాత అనారోగ్యంతో మరణించారు. అమ్మ తన కూతురు మరణించినప్పుడు కన్నీరు పెట్టుకున్నారు . అమ్మ తన కుమార్తెకు దైవత్వం ఇచ్చి, ఖననం చేయించి అక్కడ ఒక గుడి కట్టించారు. ఆ గుడి "హైమాలయం"గా పేరొందినది. అమ్మ పసితనం గొల్ల నాగమ్మ పెంపకంలో గడిచింది . చిన్నప్పటి నుంచే అమ్మ అనేక మహిమలు చూపి అందరికి ఆశ్చర్యం కలిగించింది . తల్లి రంగమ్మ చనిపోతే అందరూ ఏడుస్తుంటే ఏడవ వద్దని అమ్మ దేవుడి దగ్గరకే వెళ్లిందని ఓదార్చింది. ఒక సారి బాపట్ల భావనారాయణ స్వామి గుడికి వెడితే పూజారి గమనించకుండా గుడి తలుపులు మూసేసి వెళ్ళిపోగా అక్కడే విచికిత్స చేసి అన్నిటికీ ఆధారం భూమి కనుక భూమి పూజ చేయాలని చెప్పింది. మర్నాడు ఉదయం పూజారి వచ్చి గుడి తలుపులు తెరవగానే అమ్మ రాజ్యలక్ష్మీ అమ్మ వారుగా దర్శన మిచ్చింది. 1958 ఆగస్టు 15 న అమ్మ తన స్వహస్తాలతో అన్నపూర్ణాలయం ప్రారంభించారు. అప్పటి నుంచి నిరంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. పేద, గొప్ప, కులం, మతం అనే తేడా లేకుండా ఎంత మంది వచ్చిన ఎప్పుడొచ్చినా అక్కడ భోజనం వడ్డిస్తారు. 1958 లో అన్నపూర్ణాలయం ప్రారంభించక ముందు నుంచే అక్కడ ఈ కార్యక్రమం జరిగేది. అమ్మ దివ్య ఆశీస్సులతో "మాతృశ్రీ విద్యా పరిషత్" 1971 ఆగస్టు 6 న జిల్లెళ్ళమూడిలో ప్రారంభమైంది. పరిషత్ ఆధ్వర్యంలో అదే రోజున మాతృశ్రీ ఓరియంటల్ కాలేజి ప్రారంభమైంది. కళాశాల ప్రారంభంలో కేవలం ముగ్గురు లెక్చరర్లు, 25 పిల్లలతో ప్రారంభించారు. నేడు, పరిషత్ మాతృశ్రీ ఓరియంటల్ కాలేజి, సంస్కృత పాఠశాలలను నడుపుతోంది. మాతృశ్రీ మెడికల్ సెంటర్ 1978 వ సంవత్సరంలో జిల్లెళ్ళమూడిలో ప్రారంభించబడింది.

1985, జూలై 12 న అరవై మూడవ ఏట అమ్మ నిర్యాణం చెందారు. అమ్మ మరణించిన తరువాత, అమ్మ భౌతిక కాయాన్ని, అమ్మ ఆదేశానుసారం ఆ గుడిలోనే ఖననం చేశారు. 1987లో ఖననం చేసిన ప్రదేశంలో అమ్మ నల్ల రాతి విగ్రహం నెలకొల్పారు. 1953లోనే అమ్మ తన నిర్యాణాంతరం ఎక్కడ ఉంచాలో తెలియచేశారు.అక్కడ అప్పుడే భక్తులు గుడి నిర్మాణం కొంతమేర చేపట్టారు. తరువాత 1985 లో అమ్మ నిర్యాణాంతరం పూర్తిస్థాయి గుడిని నిర్మించారు. ఆ గుడి పేరు "అనసూయేశ్వరాలయం". అమ్మ భౌతికంగా ఉన్నప్పటి నుంచి ప్రతి సంవత్సరం మే నెల 5వ తేదీన భక్తులు అమ్మ పెళ్ళి రోజును ఘనంగా ఆ గుడిలో జరుపుకుంటున్నారు . గర్భ గుడిలో అమ్మకు పూజలు జరుగుతున్నాయి .

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**




# అట్టహాసంగా మారథాన్

## పాల్గొన్న మంత్రులు అమర్నాథ్, ఆదిమూలపు, విడదల రజిని



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ఈనెల 28వ తేదీ నుంచి మూడు రోజులు పాటు నిర్వహించనున్న జీ 20 సదస్సు సన్నాహక కార్యక్రమాలలో భాగంగా బీచ్ రోడ్డులో మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు విడదల రజిని, ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్నాథ్ నగర మేయర్ గొలగాని వెంకట హరి కుమారి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 3కె, 5కే 10కె రన్ నిర్వహించారు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఈ పరుగులో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి, మంత్రులు బీచ్ వాక్ చేశారు. జి 20 సదస్సును పురస్కరించుకొని నగరంలో అనేక ప్రాంతాలను సుందరీకరించారు. కోస్టల్ బ్యాటరీ నుంచి తొట్లకొండ వరకు సముద్ర తీర ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దారు. జి 20 సదస్సుకు హాజరయ్యే అతిథులకు కనువిందు చేసే విధంగా ఈ ప్రాంతంలో ఐదు వ్యూ పాయింట్లను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జీ 20 దేశాలకు భారతదేశం నాయకత్వం వహించే అవకాశం లభించిందని, ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో జి20 సదస్సులను నిర్వహిస్తున్నారని, ఇందులో విశాఖ నగరం ఒకటి కావడం ముదావహం అని అన్నారు. సుమారు 157 కోట్ల రూపాయల వ్యయంతో నగర సుందరీకరణ పనులు చేపట్టామని ఆయన చెప్పారు. 46 దేశాలకు చెందిన 250 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారని వారిని విశాఖ నగరం ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దామని అమర్నాథ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలపాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పమని అమర్నాథ్ చెప్పారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని అని చెప్పారు.

## గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో వైద్య సేవలకు వైఎస్సార్ హయంలో ఉన్న వైభవం తిరిగి తీసుకుని వచ్చే దిశగా సేవలు అందించడమే లక్ష్యమని, గత ప్రభుత్వం విస్మరించిన వైద్య సేవలను వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి గతం కన్నా ఎక్కువ అంబులెన్స్ లను ఏర్పాటు చేశామనని, గ్రామీణ ప్రాంతాలలో నిర్దిష్ట సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి అన్నారు. మండలంలోని తారువ గ్రామం క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాడుగుల, కోటపాడు, దేవరాపల్లి మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన అంబులెన్స్ లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి కీలపర్తి భాస్కరరావు, కోటపాడు జెడ్పీటీసి అనురాధ, వైద్యాధికారి సుబ్రమణ్యం, రాజశేఖర్, టి ఎస్ ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-స్కూటర్ పై అమర్నాథ్ సవారి

### బీచ్ రోడ్‌లో సందడి చేసిన మంత్రి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజకీయాలతో నిత్యం సతమతమయ్య నాయకులకు అప్పుడప్పుడు ఆటవిడుపు అవసరం. గ్లోబల్ సమ్మిట్లు.. అసెంబ్లీ సమావేశాలు.. జి 20 సదస్సు.. దేశ విదేశ అతిథులను ఆహ్వానించడం.. వచ్చిన వారికి ప్రభుత్వం తరపున అతిథి మర్యాదలు చేయటం వంటి అనేక బాధ్యతలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రి అమర్నాథ్ పై మోపడంతో.. వయసులో చిన్నవాడైనా.. బాస్ ఇచ్చిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నారు అమర్నాథ్. ప్రస్తుతం విశాఖ నగరంలో జీ20 హంగామా నడుస్తోంది.. ఈ కార్యక్రమం నిర్వహణలో కూడా మంత్రి అమర్నాథ్ తలమునకలైపోయారు. విశాఖ బీచ్ రోడ్‌లో వ్యూ పాయింట్ ని మంత్రులు విడదల రజిని, ఆదిమూలపు సురేష్, మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడున్న ఈ స్కూటర్ను మంత్రి అమర్నాథ్ తిలకించి దానిని కొంత దూరం నడిపారు. దీంతో అందరి దృష్టిని మంత్రి అమర్నాథ్ ఆకర్షించారు.

## పారదర్శకంగా రీ సర్వే

### జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో చేపట్టిన రీ సర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. శనివారం పరవాడ తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె సర్వే రికార్డులను పరిశీలించారు. రీ సర్వే వలన కలిగే లాభాలను రైతులకు తెలియజేయాలన్నారు. సర్వే చేసిన పొలాల పరిస్థితిని సంబంధిత రైతులకు చెప్పి వారికి అవగాహన కల్పించాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే రైతులతో చర్చించి సరిచేయాలన్నారు. మండలంలో జరుగుతున్న రీ సర్వే పనుల గురించి పరవాడ తాసిల్దార్ ప్రకాష్ రావు జేసీకి వివరించారు.

## శ్రీ నూకంబిక దేవస్థానం ఈవోగా బండారు ప్రసాద్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం నూతన ఈవోగా బండారి ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. విశాఖపట్నం మురళి నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్న బండారు ప్రసాద్ దేవస్థానం ఈవోగా బదిలీపై వచ్చారు. ఆలయానికి వచ్చినందుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఈవో గా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు దేవస్థానం సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోయ. బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్పించడంపై ఆందోళన



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వ్యాలీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మీడియా మిత్రుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఏపీపీ ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాచి పెంట శాంతకుమారిలి మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ వైసీపీ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు అసెంబ్లీలో బీసీ ఏ కులస్తులను బోయ వాల్మీకులు బెంతుఒరియా మైదాన ప్రాంతంలో సుమారుగా 40 లక్షలు జనాభా గల అభివృద్ధి చెందినటువంటి వారిని ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ తీర్మానించడం చాలా దురదృష్టకరం దీన్ని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ త్రివంగ ఖండిస్తున్నాము మొదటి నుండి గిరిజన హక్కులు చట్టాలు తొలగిస్తూ వైసీపీ పార్టీ గిరిజనులకు వ్యతిరేకముగా వ్యవహరిస్తుంది ఇది గిరిజన వైసిపి ప్రజాప్రతినిధులు గిరిజనులు అందరూ గమనించవలసిందిగా ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది ఇప్పటికీ వైసిపి పార్టీ యొక్క ముసలము బయటపడింది గిరిజనులకు వైసిపి పార్టీ బినామీ నకిలీ పార్టీలుగా తయారైందని కాంగ్రెస్ పార్టీ నుండి భావిస్తున్నాము గిరిజన వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు తక్షణమే దీని మీద స్పందించి అసెంబ్లీలో తీర్మానించిన బోయ వాల్మీకులు ఎస్టీ జాబితాలో చేర్పించే విధానాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో ఏపీసిసి డెలిగేట్ మెంబర్ పి చిన్నస్వామి ఆదివాసి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిముడు ఆదినారాయణ మండల అధ్యక్షుడు బోయి మోహన్రావు హుకుంపేట ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెనుమల కాంతి రాజు డుంబ్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి తేడ వారికి భీమారావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొల్లూరి పద్మ కిషన్ సెల్ మండల అధ్యక్షుడు పూజారి దామోదర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కుమ్మడా సైతాన్ మజ్జి విజయ్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవం విజయవంతానికి సమన్వయంతో పని చేయండి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రతి ఏటా గంధమావాస్యను పురస్కరించుకుని నిర్వహించే గ్రామ దేవత ముత్యాలమ్మ ఉత్సవ తేదీలను ప్రకటించేందుకు స్థానికులు నిర్వహించిన సమావేశానికి భాగ్యలక్ష్మి, నర్సింగ రావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్తక సంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాలమ్మ అమ్మవారి జాతర విశిష్టతను, పాటించవలసిన, తీసుకోవలసిన విషయాలపై సమావేశంలో వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే ఉత్సవం గ్రామదేవతల ఉత్సవమని, మన్యవాసులు తమ కొంగుబంగారంగా కొలుచుకునే చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం ను ఏప్రిల్ 17, 18, 19, 20 తేదీలలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఐదుగురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీని ఆమె ప్రకటించారు. ఆ కమిటీలు చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, తాటిపాకల రమేష్ లతో కూడిన ఈ కమిటీ మిగిలిన కమిటీ సభ్యులను ఏర్పాటు చేసుకుని తదనుగుణంగా నేటి నుంచే కార్యక్రమాల నిర్వహణకు కదలాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం సమావేశమైన కమిటీలో ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా దురియా హేమంత్ కుమార్, కార్యదర్శిగా పోతురాజు బాలయ్య, కోశాధికారిగా పసుపులేటి వినాయకరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెదిరెడ్ల బేతాళుడు, జాయింట్ సెక్రటరీగా టి రమేష్ లను కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఉత్సవం విజయవంతానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పిన భాగ్యలక్ష్మి తమ వంతుగా ఉత్సవానికి 50వేల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు దాసరి ధారలక్ష్మి (పద్మ), చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి "నేను సైతం"



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి "నేను సైతం " అనే రీతిలో మండలానికి చెందిన జనసైనికుడు డొంకాడ శివప్రసాద్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు జనసేన పార్టీ శ్రేణులను తయారు చేయడంలో నిమగ్నమయ్యామన్నారు.

వైకాపా నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు.

మారుమూల గ్రామాలకు రహదారి, రవాణా తోపాటు విద్య, వైద్యం అందించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ఏడాది పాడేరు కనెక్టివిటీ మిషన్ పథకం ద్వారా అట్టహాసంగా ప్రారంభించిన రహదారుల కల్పనకు ఆదిలోనే హంసపాదు అన్న చందంగా తయారయ్యాయన్నారు. నేటికీ ఆ రహదారుల పనులు పూర్తి కాకపోవడం బాధాకరమైన విషయం అన్నారు.

మారుమూల గ్రామాల గిరి గర్భిణీలు ఇప్పటికీ డోలిమోతలతో అటవీ ప్రాంతాలలో జన్మనిచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని ఆయన ఆరోపించారు. ఆన్లైన్లో జనసేన సభ్యత్వం పొందిన కార్యకర్తలు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేసి 2024 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

## సచివాలయ సేవలు మెరుగుపడాలి



**విజయనగరం:** సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశించారు. వంగర మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించి, అసంతృప్తిని వ్యక్తం చేశారు. సేవల సంఖ్యను పెంచాలని సూచించారు. సచివాలయం, ఆర్బికే తదితర ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలన్నారు. జగనన్న ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, కాలనీలో రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. గర్భిణీలు, పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించాలని, హీమోగ్లోబిన్ తక్కువ ఉన్నవారికి పోషకాహారం, అవసరమైన మందులను అందించాలని సూచించారు. ఆధార్ సేవలు, పంట రుణాలు, డ్రాపౌట్లు, పోషకాహార పంపిణీ, ప్రకృతి సేద్యం, ఇతర సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అన్ని గ్రామాల్లో చెత్తశుద్ధి కేంద్రాలను నిర్మించి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన విద్యార్థులకు, జాప్యం చేయకుండా వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని, నేల సారం కోసం నవరత్నాలను సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో తాసిల్దార్ ఐజాక్, ఎంపిడిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కొత్త ఈఓకు స్వాగతం పలికిన వైకాపా నేతలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందినఅనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ నూతన ఎండోమెంట్ అధికారి బండారు ప్రసాద్ ని పట్టణ వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈవో ప్రసాద్ ను కలిసిన వారిలో వైకాపా పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీ రామరాజు , సచివాలయాల కన్వీనర్ మరియు మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీకృష్ణ , యువజన అధ్యక్షుడు జాజుల రమేష్, వైఎస్ఆర్ సీపీ యువనాయకులు కేయమ్ నాయుడు, విజ్జపు వాసు, కోణ ఉమ, డొంకా సత్తిబాబు,విల్లూరి సంతోష్, మేడిశెట్టి గణేష్, ఉన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో రోగులకు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించాలి



**పార్వతీపురం,సీతానగరం, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్య సేవల అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు ఆయన సూరంపేట లో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించి వైద్య సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చారు. గ్రామంలో కార్యక్రమానికి ముందురోజు గానే ప్రణాళిక వేసుకొని ప్రజలందరికీ తెలియజేయాలని, అదేవిధంగా గ్రామంలో దీర్ఘ కాలిక రోగులు, గర్భిణీ లు, బాలింతలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులు, కదలలేని స్థితిలో ఉన్న రోగులు, సాధారణ అనారోగ్య లక్షణాలు గలవారు ఇలా ఎంతమంది ఉన్నారనే నివేదికలను సిద్ధం చేసుకోవాలని తద్వారా పూర్తి స్థాయిలో వైద్య సేవలకు అందించవచ్చని వైద్య సిబ్బంది కి సూచనలు చేశారు.అనంతరం ఆయన రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. క్రమేణా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మరింత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ జగన్నాథరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కె. శిరీష , వైద్య సిబ్బంది , 104 సిబ్బంది దుర్గాప్రసాద్ , ప్రసాద్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులు పరిశీలించిన కలెక్టర్



**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** విశాఖ - రాయపూర్ జాతీయ రహదారి పనులని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాచిపెంట వద్ద సోమవారం పరిశీలించారు. జాతీయ రహదారి అధికారులు పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ రహదారి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

# ఈ కూరగాయలు తింటే.. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది..!



మన శరీరంలో కీలక అవయవాలలో లివర్ ఒకటి. కాలేయం 500 రకాల జీవక్రియలను నిర్వర్తిస్తుంది. మన బాడీలో అతి పెద్ద అంతర్గత అవయవం లివర్. ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రక్తంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. శక్తిని నిల్వ చేస్తుంది, హార్మోన్లను, ప్రోటీన్‌లను రెగ్యులేట్ చేస్తుంది. ముఖ్యంగా శరీరంలో ఏర్పడే ఇన్ఫెక్షన్లు, కొవ్వులు, రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా లివర్ నియంత్రిస్తుంది. కొవ్వును తగ్గించడంలో, కార్బోహైడ్రేట్లను నిల్వ చేయడంలో, ప్రోటీన్లను తయారు చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యమైన హార్మోన్లను, ఎంజైమ్‌లను తయారు చేస్తుంది. లివర్ పాడైనా.. తనను తాను రిపేర్ చేసుకునే సామర్థ్యం దానికి ఉంది. అలా అని లివర్ సమస్యలు రావనుకుంటే పొరపాటే. మన లైఫ్‌స్టైల్‌లో మార్పులు, జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్, సోడా, ఆల్కహాల్, ఇతర కార్బోనేటేడ్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల లివర్ సమస్యలు ఎక్కువయ్యాయి.

**జాగ్రత్తగా కాపాడుకోవాలి...** భారతదేశంలో ప్రతి 5 మందిలో ఒకరు లివర్ సమస్యతో బాధపడుతున్నారు. ఈ కీలకమైన అవయవాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. దీని కోసం, మీ లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేసుకుని, మీరు తీసుకునే ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కొన్ని కూరగాయలు లివర్‌కు సూపర్ ఫుడ్స్‌లా సహాయపడతాయి. ఇవి క్రమం తప్పకుండా మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఫ్యాటీ లివర్, ఇతర లివర సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు.

**బీట్ రూట్..** బీట్‌రూట్ మన డైట్‌లో తీసుకుంటే లివర్ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. బీట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది వ్యర్థాలను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. దీంతో, అవి శరీరం నుంచి త్వరగా బయటకు వెళ్తాయి. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకునేవారు, లివర్ సమస్యలు ఉన్నవారు బీట్ రూట్ జ్యూస్ తాగితే మంచిది.

**బ్రకోలీ..** లివర్ సమస్యలతో బాధపడేవారు బ్రకోలీ తీసుకుంటే మంచిది. బ్రకోలీ రోజూ తీసుకుంటే.. లివర్ దెబ్బతినే ప్రమాదం తగ్గుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు బ్రకోలీ కచ్చితంగా తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

**బ్రస్సెల్స్ స్ప్రౌట్స్..** బ్రస్సెల్స్ స్ప్రౌట్స్, క్రూసిఫరస్ కుటుంబానికి చెందిన వెజిటేబుల్. దీనిలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. లివర్ ఆరోగ్యానికి మేలు చేస్తే.. చాలా సమ్మేళనాలు బ్రస్సెల్స్ స్ప్రౌట్స్‌లో ఉన్నాయి. లివర్ సమస్యలకు దూరంగా ఉండాలంటే.. బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ మీ డైట్‌లో చేర్చుకుంటే మంచిది.

**ఆకు కూరలు..** ఆకు కూరలు ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చాలా మందికి తెలిసే ఉంటుంది. కాలే, పాలకూర, కొల్లార్డ్ గ్రీన్స్ మీ డైట్‌లో చేర్చుకుంటే లివర్ సమస్యలు రావు. ఈ ఆకు కూరల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి, ప్రమాదక ఫ్రీ రాడికల్స్‌ను శరీరం నుంచి తొలగిస్తాయి. ఈ ఆకుకూరలను కచ్చితంగా మీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతున్నారు.

# రక్తనాళాలు హెల్తీగా ఉండాలంటే ఈ డైట్ కచ్చితంగా తీసుకోవాలి



రక్తనాళాలు.. మన రక్తప్రసరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తనాళాలు.. మన అవయవాలు, కణజాలాలకు ఆక్సిజన్, పోషకాలు పంపిణీ చేయడానికి బాధ్యత వహిస్తాయి. వయసు పెరిగే కొద్దీ.. మన రక్తనాళాలు బలహీనపడి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అధిక బరువు, డయాబెటిస్, స్మోకింగ్, వ్యాయమం చేయడం, వాస్కులర్ డిజార్డర్స్ ఫ్యామిలీ హిస్టరీ ఉన్నవారు రక్తనాళాల సమస్యలు వచ్చే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. మన రక్తనాళాలను బలోపేతం చేసుకోవడానికి, వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని ఆహార పదార్థాలను సహాయపడతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకోవాలి.

**బెర్రీస్..** బెర్రీస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ప్రత్యేకించి.. ఆంథోసైనిస్ రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలను బలంగా ఉంచుతాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్బెర్రీస్, బ్లాక్బెర్రీస్‌లో ఆంథోసైనిన్లు మెండుగా ఉంటాయి. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి.

**ఆకుకూరలు..** బచ్చలికూర, కాలే, కొల్లార్డ్ గ్రీన్స్ వంటి ఆకు కూరలలో నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి తోడ్పడతాయి. వీటిలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది, ఇది ధమనులు గట్టిపడడాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది.

**తృణధాన్యాలు..** బ్రౌన్ రైస్, క్వినోవా, హోల్ వీట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, రక్తనాళాల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడతాయి. వీటిలో విటమిన్ బి సమృద్ధిగా ఉంటుంది, ఇది ధమనులు గట్టి పడకుండా నిరోధించడానికి సహాయపడతాయి.

**అవకాడో..** అవకాడోలో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ సమృద్ధిగా ఉంటాయి. మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి, వాపును తగ్గించడంలో తోడ్పడతాయి. అవకాడోలో పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది, ఇది హైపర్‌టెన్షన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

**ఉల్లిపాయలు:** ఉ ల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్ ఫ్లేవనాయిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే మనల్ని హెల్తీగా ఉంచడానికి తోడ్పడతాయి. ఉల్లిపాయల్లోని యాంటీ - ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్స్ సిరలు, ధమనులలో వాపును తగ్గిస్తాయి.

**పసుపు:** పసుపులో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. పసుపుని ఆయుర్వేదంలో అనేక ఆరోగ్య సమస్యల చికిత్సలో వినియోగిస్తూ ఉంటారు. పసుపు రక్తనాళాల విస్తరణ, రక్త ప్రసరణకు సహాయపడతాయి. పసుపులో ఉండే.. కర్కుమిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది, ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

**ఫ్యాటీ ఫిష్..** సాల్మన్, మాకెరెల్ , సార్డినెస్ వంటి కొవ్వు చేపలలో ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఒమెగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఫ్యాటీ ఫిష్‌లో విటమిన్ డి మెండుగా ఉంటుంది, ఇది ధమనులు గట్టి పడకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**నట్స్..** బాదం, వాల్‌నట్‌లు, చియా గింజలు. అవిసె గింజల్లో ఫైబర్, హెల్తీ ఫ్యాట్స్, యాంటీఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. ఈ పోషకాలు.. రక్తనాళాల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. వీటిలో మెగ్నీషియం హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తాయి.

**టమాటా..** టమాటాలు లైకోపీన్ అద్భుత మూలం. ఇది యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తుంది. ఇది రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది, వాపును తగ్గిస్తుంది. టమాటాలో విటమిన్ సి కూడా ఎక్కువగా ఉంటుంది, ఇది ధమనులు గట్టిపడకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

ఈ ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోవడంతో పాటు.. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి, స్మోకింగ్‌కు దూరంగా ఉండటం, హెల్తీ వెయిట్ మెయింటేన్ చేయండ వల్ల.. రక్తనాళాలు హెల్తీగా, ఆరోగ్యంగా ఉంటాయి. మీ రక్తనాళాలను జాగ్రత్తగా చూసుకోవడం వల్ల.. మీ గుండె జబ్బులు, స్ట్రోక్ ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ప్రతిరోజూ జల్జీరా ఎందుకు త్రాగాలి?



ఇక్కడ ఎండాకాలం మొదలైపోయింది కాబట్టి వీధుల్లో చల్లటి జల్జీరా నీళ్ల బండ్లు కనపడతాయి.చిన్నప్పుడు జల్జీరా నీళ్ల బండిని చూడగానే పారిపోయి ఉండాలి కదా?

ఇప్పుడు కూడా ఈ బండ్లు వేసవిలో చాలా చోట్ల వీధుల్లో కిక్కిరిసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. మీరు వేసవిలో జల్జీరా తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుంటారు.

జల్జీరా ఎలా చేయాలి జల్జీరాను చల్లగా ఉంచడానికి గుడ్డతో కప్పబడిన పెద్ద కుండలలో నిల్వ చేయబడుతుంది మరియు పుదీనా, కొత్తిమీర ఆకులు మరియు కొన్ని సుగంధ ద్రవ్యాలతో అలంకరించబడుతుంది. ఇది మీకు తక్షణ తాజాదనాన్ని మరియు అధిక శక్తిని ఇస్తుంది మరియు మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. జీలకర్ర ఈ పానీయం యొక్క ప్రధాన ముఖ్యమైన పదార్థాలలో ఒకటి, కాబట్టి మీరు దానితో జీలకర్ర నీటిని కంగారు పెట్టకూడదు. జల్జీరా అనేది వేయించిన జీలకర్ర పొడి, అల్లం పొడి, కొత్తిమీర మరియు పుదీనా, గరం మసాలా, మిరపకాయ, మిరియాలు మరియు నల్ల ఉప్పుతో తయారు చేయబడిన పానీయం. కొంతమంది చింతపండు లేదా ఎండిన యాలకుల పొడిని కొద్దిగా పుల్లని రుచిని ఇవ్వడానికి ఉపయోగిస్తారు.

**లాభాలు:** జల్జీరా సాంప్రదాయకంగా వేసవిలో అమ్ముతారు. భోజనానికి ముందు త్రాగడం వల్ల ఆకలిని ప్రేరేపిస్తుంది మరియు మీ రుచి మొగ్గలు మరియు కడుపులో జీర్ణ రసాలను మేల్కొల్పుతుంది. ఎండలు, వానలు ఏకధాటిగా కొట్టుకుంటున్న ఈ వేసవిలో మనం జల్జీరా ఎందుకు తాగాలి. దాని ఆవశ్యకత ఏమిటి?

శీతలకరణి వేసవిలో వేడి మీ శరీరాన్ని పీల్చుకోకుండా నిరోధించడానికి మరియు వేడి కారణంగా అధిక చెమటను నివారించడానికి ఈ పానీయం ఉపయోగించబడుతుంది. అటువంటి పరిస్థితుల్లో సహజ శీతలకరణిగా జల్జీరా గ్రేట్‌గా సహాయపడుతుంది. సహజ శీతలకరణిగా ఉండటం వలన మీ శరీరం యొక్క నిర్జలీకరణం జాగ్రత్త తీసుకుంటుంది. అలాగే, శరీరంలోని ఎలక్ట్రోలైట్లు మరియు ద్రవాలను సమతుల్యం చేస్తుంది.

అనుబంధం జల్జీరా ఒక సహజమైన నిర్విషీకరణం, సహజ శీతలీకరణ మరియు ఎలక్ట్రోలైట్ బ్యాలెన్సర్ అలాగే సహజ పోషకాహార సప్లిమెంట్. ఇందులో మెగ్నీషియం, కాపర్, ఐరన్, కాల్షియం, మాంగనీస్ మరియు జింక్ వంటి కొన్ని ముఖ్యమైన ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి, ఇవి ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా శరీరంలోని పోషక స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి.

**డిటాక్సిఫైయర్:** జల్జీరా మీ శరీరాన్ని శుభ్రపరిచే లక్షణాలను కలిగి ఉన్న సహజ పదార్థాల నుండి తయారైన సహజమైన నిర్విషీకరణ కూడా. ఈ పదార్థాలు శరీరం నుండి టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడతాయి, కాబట్టి జల్జీరాను సహజమైన డిటాక్సిఫైయర్‌గా కూడా ఉపయోగించవచ్చు. పిప్పరమెంటు, కొత్తిమీర, అల్లం మరియు నల్ల ఉప్పు జల్జీరాను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని పదార్థాలు, అవి సహజమైన శరీరాన్ని శుభ్రపరిచేవి, ఇవి జల్జీరాను సహజమైన నిర్విషీకరణగా మారుస్తాయి.

జీర్ణక్రియ జల్జీరా పానీయంలో బ్లాక్ సాల్ట్ కలిపితే జీర్ణక్రియకు చాలా మంచిది. జీలకర్ర పేగు గ్యాస్, అసిడిటీ మరియు గుండెల్లో మంటలను నివారిస్తుంది. అలాగే జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. పిప్పరమెంటు, అల్లం మరియు కొత్తిమీర పేస్ట్ వంటి ఇతర పదార్థాలను జల్జీరాలో ఉపయోగిస్తారు. కాబట్టి, మీరు వేసవిలో జీర్ణ సమస్యలను ఎదుర్కొన్నప్పుడల్లా, భోజనం చేసిన గంట తర్వాత జల్జీరా తాగండి. మీ జీర్ణ సమస్య నిమిషాల్లో నయమైందని మీరు భావించవచ్చు.

కడుపు సమస్యలు జల్జీరా చేయడానికి ఉపయోగించే అల్లం లేదా అల్లం పొడి వేడి కారణంగా కొంతమందికి వచ్చే వికారానికి గొప్ప నివారణ. ఇది అజీర్ణం వల్ల వచ్చే కడుపు పూతల చికిత్సలో కూడా సహాయపడుతుంది. జల్జీరా మీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది, ఎందుకంటే మీరు పానీయాన్ని సిప్ చేసిన తర్వాత, మీ శరీరం దానిలోని అన్ని సుగంధాలను సులభంగా గ్రహిస్తుంది మరియు ఓస్మోసిస్ ద్వారా మీ కడుపు ద్వారా గ్రహించబడుతుంది, దానిలోని అన్ని సూక్ష్మజీవులను చంపుతుంది. కానీ ఈ డ్రింక్‌లో ఉప్పు ఎక్కువగా ఉంటుంది కాబట్టి అధిక రక్తపోటు ఉన్నవారు మితంగా తీసుకోవడం మంచిది.

**ఆకలి:** వేసవిలో, చాలా మందికి ఆకలి తక్కువగా ఉంటుంది. కానీ అది ఎక్కువగా తగ్గకూడదు ఎందుకంటే మీ శరీరం పనిచేయడానికి కనీసం కొంత ఆహారమైనా తినాలి. క్రమం తప్పకుండా విత్తనంలోని సుగంధ నూనె ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది. ఈ సుగంధ నూనె గ్యాస్ట్రిక్ స్రావం మరియు ఆకలిని ప్రేరేపిస్తుంది. కాబట్టి, ఈ వేసవిలో మీకు ఆకలిగా అనిపిస్తే, క్షణాల్లో మీ కోల్పోయిన ఆకలిని తిరిగి పొందడానికి ఉదయాన్నే జల్జీరా తాగండి.

యాంటీబయాటిక్స్ వేసవిలో ఆహారం తీసుకోవడం తగ్గినప్పుడు మలబద్ధకం సర్వసాధారణం. అలాగే, వేసవిలో విపరీతమైన చెమట కారణంగా ద్రవం అసమతుల్యత కారణంగా వాంతులు మరియు డీహైడ్రేషన్ కూడా సంభవించవచ్చు. వేసవిలో సూర్యకిరణాల వేడి కారణంగా జ్వరం కూడా చాలా సాధారణం. వేసవిలో చాలా సమస్యలు మీ శరీరంపై దాడి చేస్తాయి, అయితే వాటన్నింటికీ ఒక పరిష్కారం "జల్జీరా". ఇది సహజంగా రోగనిరోధక శక్తిని కలిగి ఉండే మిరియాలు, కొత్తిమీర రసం మరియు అల్లం వంటి సహజ పదార్థాలతో రూపొందించబడినందున ఇది సాధ్యమవుతుంది.

బరువు తగ్గడం అధిక కేలరీల కార్బోనేటేడ్ పానీయాలకు జల్జీరా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఈ పానీయం కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది. ఇది తక్కువ క్యాలరీ కంటెంట్‌ను కలిగి ఉన్నందున, బరువు తగ్గాలనుకునే లేదా క్యాలరీ స్పృహతో ఉన్నవారికి ఇది ఒక వరం. ఇది మీ ఆకలిని అరికట్టడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది మరియు మీరు తక్కువ తినేలా చేస్తుంది. కాబట్టి, అధిక కేలరీల కార్బోనేటేడ్ పానీయాలను వదులుకోండి మరియు ఈ సహజంగా తక్కువ కేలరీల పానీయంతో రోజంతా ఉత్సాహంగా ఉండండి.

రక్తహీనత అపును, జీలకర్ర గింజలు ఉండటం వల్ల రక్తహీనతను నివారించడంలో జల్జీరా పానీయం సహాయపడుతుందనేది నిజం. జీలకర్ర అధిక మొత్తంలో ఐరన్ కలిగి ఉన్నందున రక్తహీనతను నివారించడానికి లేదా చికిత్స చేయడానికి సహాయపడుతుంది. ఇందులో 100 గ్రాములకి దాదాపు 66 మి.గ్రా ఇనుము ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల మీ శరీరంలో హిమోగ్లోబిన్ కౌంట్ పెరుగుతుంది. జీలకర్ర రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు మీ శరీరాన్ని చల్లగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీర్ణ సమస్యలు, అలసట, అభిజ్ఞా పనిచేయకపోవడం, ఆందోళన వంటి రక్తహీనత లక్షణాలను నివారిస్తుంది.

విటమిన్ సి లోపం జల్జీరాలో ఎండిన యాలకుల పొడి లేదా "అమ్చూర్" విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది మరియు స్కర్వీని అదుపులో ఉంచుతుంది. విటమిన్ సి యొక్క ఇతర ప్రయోజనాలు గుండె జబ్బులు, రోగనిరోధక వ్యవస్థ లోపాలు, గర్భధారణ ఆరోగ్య సమస్యలు, కంటి వ్యాధి మరియు చర్మం ముడతలు నుండి రక్షణ. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ మరియు శరీర పెరుగుదల మరియు బంధన కణజాల నిర్వహణలో సహాయపడుతుంది.

# శ్రీరామ నవమి రోజు అందించే పానకం, వడపప్పు ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు



మరో రెండో రోజుల్లో శ్రీరామ నవమి వచ్చేస్తోంది. తెలుగు క్యాలెండర్ ప్రకారం ఉగాది తర్వాత వచ్చే వేడుక శ్రీరామ నవమి. దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఇక శ్రీరామ నవమి రోజు ప్రసాదంగా పానకం, వడపప్పు అందిస్తారని చాలా మందికి తెలిసిందే.

అయితే పానకం, వడపప్పును కేవలం ప్రసాదంలా మాత్రమే చూడొద్దంటున్నారు. శ్రీరామ నవమి వేసవి ప్రారంభంలో వస్తుంది. ఈ సమయంలో పానకం, వడపప్పు తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు.

**పానకం తయారీ విధానం:** శ్రీరామ నవమి రోజు ప్రసాదంగా అందించే పానకాన్ని ఎలా తయారు చేస్తారో ఇప్పుడు తెలుసుకుందాం.

**కావాల్సినవి:** నీళ్లు, బెల్లం, మిరియాలు, యాలకులు, శొంఠి, నిమ్మకాయ, తులసి ఆకులు, ఉప్పు, పచ్చ కర్పూరం.

**పానకం తయారీ విధానం:** మిరియాలు, యాలకులను దంచి పొడిగా చేసి పక్కన పెట్టుకోవాలి. గిన్నెలో నీళ్లు పోసి అందులో బెల్లం తరుగు వేసుకోవాలి. బెల్లం మొత్తం కరిగిన తర్వాత మిరియాల పొడి, ఉప్పు, పచ్చ కర్పూరం, తులసి ఆకులు వేసుకోవాలి. నిమ్మరసం, శొంటి పొడి వేసి బాగా కలుపుకోవాలి. అంతే పానకం రెడీ అయిపోయినట్లే.

**పానకం ఆరోగ్య ప్రయోజనాలు:** పానకంలో బెల్లం, నీళ్లు, మిరియాలు, యాలకులు, వేస్తారు. మిరియాలు, యాలకుల వల్ల గొంతు ఇన్ఫెక్షన్లు దూరమవుతాయి. బెల్లం పానకం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి ఐరన్ అందుతుంది. రక్తహీనత బారిన పడకుండా కాపాడుతుంది. మహిళలు నెలసరి సమయంలో వచ్చే సమస్యలకు పానకం చెక్ పెడుతుంది. పానకంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పానకాన్ని కేవలం శ్రీరామ నవమి రోజే కాకుండా మామూలు రోజుల్లో కూడా చేసుకుని తాగితే మంచిది.

**వడపప్పు తయారీ విధానం: కావాల్సినవి:** పెసర పప్పు, పచ్చి మిర్చి, పచ్చి కొబ్బరి, మామిడి కాయ, కీరా, కొత్తి మీర, ఉప్పు, నిమ్మరసం.

**వడపప్పు తయారీ విధానం:** ముందుగా పెసర పప్పును కడిగి గంట పాటు నానబెట్టుకోవాలి. పప్పు చక్కగా నానిన తర్వాత ఒక గిన్నెలో తీసుకోవాలి. అందులో పచ్చి మిర్చి, పచ్చి కొబ్బరి తురుము, మామిడికాయ ముక్కలు, కీరా తరుగు, కొత్తి మీర తరుగు వేసుకోవాలి. చివరలో ఉప్పు, నిమ్మరసం కలుపుకుంటే వడపప్పు రెడీ అయినట్లే.

**వడపప్పు ఆరోగ్య ప్రయోజనాలు:** వడపప్పును పెసర పప్పుతో తయారు చేస్తారు. వేసవిలో పెసర పప్పు చలువ చేస్తుందంటారు. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. పెసరపప్పు బరువు తగ్గడంలో కూడా ఉపయోగపడుతుంది. పెసర పప్పులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. డయాబెటిస్ ఉన్న వారికి కూడా వడపప్పు తినడం చాలా మంచిది. పెసర పప్పులో విటమిన్ ఎ,బి,సి,ఇ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పెసర పప్పులో ప్రోటీన్లు, ఫైబర్ వంటివి ఉంటాయి.

# రాత్రుళ్లు వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటున్నారా.?



బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు, బాడీని ఎలప్పుడూ ఫిట్‌గా ఉంచుకునేందుకు ఇటీవల యువత ఎక్కువగా రాత్రుళ్లు వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటున్నారు. అయితే బరువును నియంత్రించేందుకు ఇలా ఉన్న ఫలంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం ఆరోగ్యానికి అంతగా మంచిది కాదని డాక్టర్లు చెబుతున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే.. అన్నం తక్కువ తీసుకుని.. ఆ స్థానంలో చపాతీలు తినడం బెటర్ అని వైద్యులు ఇచ్చే సూచన.

ఇదిలా ఉంటే.. రాత్రుళ్లు వేడివేడిగా చపాతీలు చేసుకుని తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని డాక్టర్లు చెబుతున్నారు. అలాగే వేడివేడిగా చేసే చపాతీలలో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయని అంటారు.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని.. అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగకరం అని అన్నారు.

## జనసేన పిఠాపురం టౌన్ నూతన కార్యవర్గం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** జనసేన టౌన్ ప్రెసిడెంట్‌గా బుర్ర సూర్యప్రకాష్ నినియమించడం జరిగిందని. నియోజవర్గం ఇంచార్జ్ మాకినీటి శేష కుమారి ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జనసేన నాయకులు కార్యకర్తలు సమావేశంలో ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. బుర్ర సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళడానికి ల తమ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతర కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## తేనెటీగల దాడిలో రైతు మృతి

### విషమంగా భార్య ఆరోగ్యం

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** గర్నికం గ్రామం కీ చెందిన రైతు, రైతు భార్య పై తేనెటీగలు సామూహిక దాడి ఘటన లో ఒక మృతి చెందగా ఇంకొకరి పరిస్థితి విషమం గా ఉందని రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు తెలిపారు. స్థానిక ఎస్ఐ,బంధువులు ,కధనం మేరకు గర్నికం గ్రామం కీ చెందిన అర్లే కామునాయుడు (65) భార్య నూకాలమ్మ బతుకు తెరువు కోసం ఒక పాడి గేదె ని రెండు గొర్రెలు మేపుకొని జీవనం సాగిస్తున్నారు. ఇది ఇలాగ ఉండగా రోజు లాగా గొర్రెలకు మేతకు పొలం లోకి తీసుకొని వెళ్లగా భార్య నూకాలమ్మ గేదె కోసం చేరుకు తోటలో పచ్చ గడ్డి కోయడానికి వెళ్లగా పక్కన ఉన్న కొండ గెడ్డ లోంచి తేనెటీగలు గుంపు గా వచ్చి ఆమె పై దాడి చేసాయి. ఆమె కేకలు వేయగా పక్క పొలం లో ఉన్న భర్త కామునాయుడు వెళ్లి చూడగా అప్పటికి భార్య పై తేనెటీగలు తీవ్రంగా దాడి చేసాయి. భార్య ని కాపాడటానికి వెళ్లిన భర్త కామునాయుడు పై కూడా తేనెటీగలు దాడి చేశాయి. సమాచారం తెలుసుకున్న స్థానికులు స్థానిక పిహెచ్సికి తరలించగా అక్కడ సిబ్బంది నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. రాత్రి ఒంటి గంట సమయంలో భార్య భర్త లు ఇద్దరికి పరిస్థితి విషమించడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి నుంచి విశాఖలోని కేజీహెచ్ కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భర్త కామ నాయుడు శనివారం ఉదయం 10 గంటలకు మృతి చెందాడని కుటుంబం సభ్యులు కేశం శెట్టి సత్తిబాబు, శ్రీనివాసరావు తెలిపారు. భార్య నూకాలమ్మ పరిస్థితి కూడా విషమంగా ఉందని కెజిహెచ్ వైద్యులు చెబుతున్నారని వారు తెలిపారు.ఈ ప్రమాదం పై అల్లుడు కేశంశెట్టి సత్తిబాబు పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేస్తునామని రావికమతం ఎస్ఐ ఉమా మహేశ్వరరావు తెలిపారు.

## రామ్ చరణ్ అభిమానులచే రోగులకు అన్నదానం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ పుట్టినరోజు సోమవారం అభిమానులు పార్వతీపురం మన్యం జిల్లా ఏరియా ఆసుపత్రి లో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యువ మెగా ఫ్యామిలీ సేవా ప్రెసిడెంట్ రాజాన రాంబాబు, రామ్ చరణ్ యువ శక్తి ప్రెసిడెంట్ సాలపు చందు,గౌష్ మొహమ్మద్, జనసేన నాయకులు వంగాల దాలినాయుడు , మండల శరత్ , రామ్ చరణ్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మెగా హీరోల పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రక్తదానం, అన్నదానం, వస్త్రదానం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## యాకుట్స్క్ హెూస్ట్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కాన్ఫరెన్స్ ఆన్ క్లైమేట్ చేంజ్ అండ్ పెర్మాఫ్రాస్ట్ థావింగ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 22-24 తేదీలలో యాకుట్స్క్‌లో జరిగిన వాతావరణ మార్పు మరియు శాశ్వత మంచు ద్రవీభవన పరిశోధన మరియు శిక్షణా సదస్సులో పాల్గొన్నవారు శాశ్వత మంచు యొక్క సహజ మరియు సాంకేతిక వ్యవస్థల స్థిరత్వానికి సంబంధించిన సమస్యలను చర్చించారు. 2021-2023లో ఆర్కిటిక్ కౌన్సిల్‌కు రష్యా అధ్యక్షుడిగా ఉన్న ఈవెంట్‌లలో భాగంగా ఈ సమావేశం జరిగింది, వీటిని రోస్‌కాంగ్రెస్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది.

"ఆర్కిటిక్ కౌన్సిల్ యొక్క మా ఛైర్మన్ యొక్క ముఖ్య అంశాలలో ఒకటి వాతావరణ ఎజెండా. క్లిష్ట భౌగోళిక రాజకీయ పరిస్థితి ఉన్నప్పటికీ, వాతావరణం, ఓజోన్ పొర మరియు శాశ్వత మంచు స్థితి గురించి మనం మరచిపోలేము. ఇవి ప్రపంచ, సుప్రా-రాజకీయ సమస్యలు, ఇవి యాకుటియా మరియు రష్యన్ ఫార్ ఈస్ట్ యొక్క ఆర్థిక అభివృద్ధికి మాత్రమే కాకుండా, మొత్తం గ్రహం మీద ఉన్న పరిస్థితికి కూడా పరిష్కరించబడాలి. పెర్మాఫ్రాస్ట్ యొక్క క్షీణత మరియు అధిక మొత్తంలో గ్రీన్హౌస్ వాయువులు ఇప్పటికే ఉష్ణోగ్రతల పెరుగుదలకు మరియు ప్రపంచ మహాసముద్రం స్థాయి పెరుగుదలకు దారితీశాయి. నేల పరిస్థితులు మారుతున్నాయి, ఇది అనేక ఉత్తర ప్రాంతాలలో ఆర్థిక కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది.

# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో రావు పట్టణంలోని గోపాలరావు కళాక్షేత్రంలో నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో భాగవతంపై ప్రవచనములను బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు ప్రవచించారు. కార్యక్రమంలో ముందుగాఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి, పెందుర్తిఎమ్మెల్యే అదీప్ రాజ్ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోతనమాత్యులు ఆంధ్రీకరణ చేసిన భాగవతంపై ఆయన చేసిన ప్రవచనాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంస్కృతంలో ఆయన ప్రవచనాలు చేస్తూ వాటిని తెలుగులో అనువదిస్తూ చేసిన ప్రవచనాలు ఆధ్యాత్మిక వెల్లి విరిసింది. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని ఆయన అన్నారు. ఆయన ప్రవచనాలలో శ్రీకృష్ణుని లీలలు, కృష్ణుని గొప్పతనాన్ని వివరించారు. ఆయన ప్రసంగంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ , కార్పొరేటర్లు లీలా లక్ష్మి సౌజన్య, కొణతాల నీలిమతదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రారంభంలో స్థానిక వాగ్దేవి వరదాయని బృందం చేసిన అన్నమాచార్య కీర్తనలు శ్రోతలను అలరించాయి.

# జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలను రక్షించండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** :పార్వతీపురం మన్యం జిల్లాలో జీర్ణావస్థకు చేరుకున్న దేవాలయాలను రక్షించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ను కలిసిన ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్ తదితరులు జిల్లాలోని దేవాలయ ల దుస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో పలు దేవాలయాలు జీర్ణావస్థకు చేరుకున్నాయన్నారు. సంబంధిత శాఖ నిర్లక్ష్యం కారణంగా దేవాలయాలకు ఈ దుస్థితి పట్టిందన్నారు. జిల్లాలోని పలు దేవాలయాలకు విలువైన దేవుడు మాన్యాలు, భూములు, స్థలాలు, షాపులు, బంగారం, వెండి, లాకర్లు తదితర అస్తులు ఉన్నాయన్నారు. అయినప్పటికీ అవి కొంతమంది చేతిలో బందీగా మారాయన్నారు. దీంతో అస్తులున్నప్పటికీ ఆయా దేవాలయాల్లో ఉన్న దేవుళ్ళు పేదలుగానే ఉంటున్నారన్నారు. పాడుపడి శిథిలావస్థకు చేరిన దేవాలయాలకు భక్తులు రావడం కూడా తగ్గించారన్నారు. అలాగే ఆయా దేవాలయాల ఆస్తులను కొంతమంది దర్జాగా అనుభవిస్తున్నారన్నారు. వారి నుండి వచ్చిన ఆదాయానికి లెక్క డొక్కా లేదన్నారు. పట్టణంలోని శ్రీ సీతారామస్వామి దేవాలయం, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం, శ్రీ జగన్నాథ స్వామి దేవాలయం, శ్రీ గుంప సోమేశ్వర దేవాలయం, అడ్డాపుశీల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం తదితర ప్రముఖమైన దేవాలయాలు సైతం ప్రస్తుతం నిరాదరణకు గురై జీర్ణావస్థలో ఉన్నాయన్నారు. వాటి భూములు, ఆస్తులు, స్థలాలు కబ్జాలో ఉన్నాయన్నారు. వాటిని కబ్జాదారులుల్ చేతుల నుండి విముక్తి చేసి వాటి నుండి వచ్చే ఆదాయంతో ఆయా దేవాలయాలు బాగకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణంలోని గాంధీ సత్రం పరిస్థితి కూడా అదే దుస్థితి అన్నారు. దాని అస్తులు స్థలాలుది కూడా అదే పరిస్థితి అన్నారు. ఇక దేవాలయాల్లో ఉన్న అర్చకులకు సకాలంలో నిర్ణయించిన జీతాలు ఇచ్చేలా, దేవుడికి సకాలంలో దీప, దూప, నైవేద్యాలు ఇచ్చే మొత్తాన్ని కూడా సకాలంలో నెలనెలా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు ఆయా దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. పట్టణంలోని జగన్నాథ స్వామి రథధాన్ని కొత్తగా తయారు చేయించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రము అందజేశారు. దీనికి స్పందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ దీనిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 104 వాహనాలతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం.. ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో ఆయన శ్రద్ధకు, చిత్తశుద్ధికి నిదర్శనమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. సోమవారం కాకినాడ ఆర్ఎంసీ వద్ద 15 సంచార వైద్య సేవల వాహనాల (104 వాహనాలు)ను మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత, జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు.. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ 104 వాహనాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని.. గత మూడేళ్లలో 11 లక్షల మందికి పైగా ఈ వాహనాల ద్వారా సేవలు అందినట్లు తెలిపారు. మరో 15 వాహనాలు కొత్తగా అందుబాటులోకి రావడం వల్ల ఈ సేవలు మరింత విస్తృతం కానున్నాయని వివరించారు. ప్రతి హెల్త్ క్లినిక్ పరిధిలో నెలకు రెండుసార్లు ప్రజలకు 104 సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు.

వైద్య సేవలు అందించడంలో అగ్రగామిగా నిలిపేందుకే:- ఎంపీ వంగా గీత:- కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలందరికీ వైద్య సేవలు అందాలనేది ఆయన ఆశయమన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు సైతం ఆరోగ్యసేవలు అందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో డా. వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతున్నట్లు వెల్లడించారు. 108, 104 వాహనాల సంఖ్యను పెంచడం ద్వారా మరింత మందికి వైద్య సేవలను చేరువచేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని వ్యాధులను చేర్చడంతో పాటు ఈ పథకం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా చూస్తున్నట్లు ఎంపీ వంగా గీత వెల్లడించారు.

ఫ్యామిలీ డాక్టర్-104 సేవలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ డా. కృతికా శుక్లా:- జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 104 వాహనాలు 20 ఉన్నాయని.. ఇవి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని కొత్తగా మరో 15 వాహనాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేకంగా శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి నెలా లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 104 వాహనాలను ఫ్యామిలీ డాక్టర్ విధానంతో అనుసంధానించి జిల్లాలో విజయవంతంగా ఈ విధానాన్ని అమలుచేస్తున్నట్లు వివరించారు.

104 వాహనాల ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవకాశముందని.. ఈ వాహనాల్లో 75 రకాల మందులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. బీపీ, మధుమేహం, వివిధ ఇతర అనారోగ్య సమస్యలు బారినపడిన వారికి ఈ సేవలు అందుతున్నాయని.. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. ఆర్.రమేష్, డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డిబీ డిప్యూటీ డీఎంహెచ్వో (పెద్దాపురం) డా. సరిత, డెమో సీహెచ్ఎస్వీడీవీ ప్రసాద్రాజు, 108, 104 జిల్లా మేనేజర్లు సీహెచ్ అవినాశ్, కె.వీరబాబు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## డివిజనల్ మేనేజర్ పోస్టులకై దరఖాస్తు చేసుకోండి

**విజయనగరం:** జిల్లాలో రెండు ఈ-డివిజనల్ మేనేజర్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. బొబ్బిలి, చీపురుపల్లి రెవెన్యూ డివిజన్లలో ఒక్కో ఖాళీ ఉందన్నారు. అభ్యర్థులు బిసిఏ, బిఎస్‌సి కంప్యూటర్స్, బిఈ సీఈసీ లేదా ఐటి, బి.టెక్ సిఎస్ఈ లేదా ఐటి డిగ్రీ లేదా మాస్టర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండి, ఇంగ్లీషులో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉండాలని తెలిపారు. వయస్సు జులై 1, 2022 నాటికి 21-35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. నెలకు రూ.22,500 వేతనం ఇవ్వబడుతుందని, కాంట్రాక్టు కాలం ఒక ఏడాది ఉంటుందని తెలిపారు. ఇవి కేవలం కాంట్రాక్టు ఉద్యోగాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ధరఖాస్తు దారులకు రాతపరీక్ష నిర్వహిస్తామని, దానిలో ఉత్తీర్ణులైనవారికి జిల్లా కమిటీ ఇంటర్వ్యూ నిర్వహించి, ఎంపిక చేస్తారని తెలిపారు. రెండేళ్లపాటు ఐటి రంగంలో అనుభవం ఉన్నవారికి 5 శాతం వెయిటేజ్ మార్కులను ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించిన, నకిలీ ధృవపత్రాలను సమర్పించిన దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పేరుతో పంపుతూ ఏ.ఓ కు పంపాలని , లేదా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిద్న డ్రాప్ బాక్స్ లో వేయవచ్చునని తెలిపారు.

## మన ఇంటి పిచ్చుకలను మనమే రక్షించుకుందాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పక్షులకు తిండిగింజలు తాగునీరు మట్టి పాత్రలు పిచిక గూళ్ళు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమం గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కొణతాల పణి భూషణ్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. 350 పక్షులకు తాగునీరు మట్టి పాత్రలు 50 పంపిణీ చేయడం కాక మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ రవిబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని స్ఫూర్తిదాయకమనీ కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా గ్రీన్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రజలను చైతన్య పరుస్తోంది అన్నారు.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీధర్ మాస్టారు రూపొందించిన చేయి చేయి కలుపుదాం పిచ్చుకల సంతతిని రక్షించు కుందాం అనే కరపత్రాన్ని ముఖ్యఅతిథి రవిబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ బీరా వినోద్ కుమార్ ఎన్ సత్తిబాబు జి అప్పారావు రెడ్డి కృష్ణ ఎం యుగేష్ వై సంతోష్ కుమార్ కర్రి హనుమంతరావు బేతాళం శేష సాయి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రోగులను జాగ్రత్తగా పరిశీలించండి



**పార్వతీపురం,సీతానగరం, (విశాఖ సమాచారమ్):** సూరంపేట గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి( డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. ఒ పి నిర్వహణ రికార్డులను,రక్త పరీక్షలను,దీర్ఘ కాలిక రోగుల తనిఖీల పర్యవేక్షణ కార్డులను ఆయన పరిశీలించారు. అందుతున్న వైద్య సేవలపై అక్కడకు వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి ఆరోగ్య సూచనలు , సలహాలు ఇచ్చారు. గ్రామంలో లో వైద్య సేవలు వినియోగించుకున్న వారి వివరాలను పక్కగా రిజిస్టర్లలో నమోదు చేయాలని,అదేవిధంగా అదేరోజు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందుకొన్న వారు మరియు కదలలేని స్థితిలో ఉన్న వారి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామంలో ముందురోజునే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నిర్వహణ గురించి ప్రజలకు తెలియజేయాలని తద్వారా వైద్య సేవలు ప్రజలందరూ వినియోగించుకోగలరని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖలతో సమన్వయము చేయాలని , ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమీక్ష చేయాలని డిఐఒ జగన్మోహనరావు వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కె. శిరీష, వైద్య సిబ్బంది,104 సిబ్బంది దుర్గాప్రసాద్ , ప్రసాద్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరణం ధర్మశ్రీచే ఎంపీపీ కార్యాలయం ప్రారంభం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రం లో ఈరోజు నూతన మండల పరిషత్ కార్యాలయ భవనం ప్రారంభం కీ వచ్చిన చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కీ శ్రీ శివ పంచాయతన ఆలయ అర్చకులు రాచకొండ లక్ష్మి నారాయణ మూర్తి స్థానిక ఎమ్మెల్యే కీ పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. మండల పరిషత్ భవనం ప్రారంభం చేసి అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మరియు, కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ,మండల పరిషత్ ప్రజాప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మంచి కార్యాలయం సౌకర్యవంతంగా ఉండేవిధంగా, ఇక్కడ పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమర్థతను పెంచే విధంగా ఈ యొక్క కార్యాలయం ఏర్పాటు కావడం తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు. అత్యంత కోలాహల వాతావరణంలో .కార్యకర్తల మధ్య జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీపీ పైల రాజు జడ్పిటిసి తలారి రమణమ్మ ఆదిమూర్తి, సీనియర్ నాయకులు ముక్క మహాలక్ష్మి నాయుడు మండల కన్వీనర్, కంచిపాటి జగ్గారావు, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ్, రుత్తల బాపు నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటరమణ, భవానీ ప్రసాద్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ... ఎంపీటీసీలు... కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు ... ఎండిఓ వెంకన్న బాబు మరియు సంబంధిత ఉద్యోగులు.. పాల్గొన్నారు.

## 40 రోజులుగా ఘోషా ఆస్పత్రిలో అమృత ఆహారం పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాయల్ వాల్తేర్ రౌండ్ టేబుల్356 సంస్థవారు, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో 40 రోజులుగా గోషా ఆస్పత్రిలో గల పేషంట్ల సహాయకులకు 10రూపాయలకే, నాణ్యమైన, రుచి, సుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారు.40వ రోజు పూర్తి కావస్తున్న సందర్భంగా ఈ అమృత ఆహారం పంపిణీ కార్యక్రమంలో యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవత్సవ గారు, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్ గారు, వివేకానంద సంస్థ అధ్యక్షులు S.అప్పారావు, సంస్థ గౌరవ సభ్యులు Ch. పోతురాజు మరియు సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు అప్పారావు, మాట్లాడుతూ 40 రోజులుగా పేషంట్ల అటెండర్స్ కి రౌండ్ టేబుల్ సంస్థ వారి సహకారంతో ఈ భోజనాలు అందించడం జరుగుతుంది, ఈ భోజనాన్ని తయారు చేయడానికి మాకు 50 రూపాయలు ఖర్చవుతుంది, కానీ దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్లు అటెండర్స్ కి పది రూపాయలకే భోజనం అందించాలని సంకల్పంతో ఈ నారాయణ సేవను ఏర్పాటు చేశాం, అందరూ కూడా చాలా సంతృప్తిగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, మాకు చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ, ఘోష ఆసుపత్రిలో చాలా అవసరం అని, వివేకానంద సంస్థ వారి సహకారంతో, రౌండ్ టేబుల్ సంస్థ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు.

## ఉక్కు కర్మాగార విక్రయంపై నిరసనగా జేఏసీ సమావేశం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మకాన్ని నిలిపివేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటన చేయాలిని విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి డిమాండ్ చేస్తోంది. జెఎసి సమావేశం నేడు పడాల రమణ అధ్యక్షతన జిల్లా సిఐటియు కార్యాలయంలో జరిగింది.

ఈ సమావేశంలో జెఎసి నాయకులు దేశ ప్రజల సంపదను మోడీ ప్రభుత్వ అనుకూల కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. దీనిలో భాగంగా అశేష త్యాగలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందని, ఈ దేశద్రోహ నిర్ణయానికి వ్యతిరేకంగా గత రెండు సం.లుగా ఉద్యమం జరుగుతుందన్నారు. ప్రజాభిప్రాయాన్నికి తలొగ్గి స్టీల్‌ప్లాంటు అమ్మకాన్ని ఆపాలని డిమాండ్ చేసారు. కానీ స్టీల్‌ప్లాంటును పూర్తిగా బలహీనపరచి, నష్టాల్లోకి నెట్టే కుట్రలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ప్లాంటుకు వర్కింగ్ క్యాపిటల్, స్వంతగనులు ఇవ్వడం లేదని. ముడి ఖనిజం, బొగ్గు తదితర ముడిసరుకులు సరఫరాకు ఆటంకాలు సృష్టిస్తోందని, సంస్థ ఉత్పత్తిని దెబ్బతీసి నష్టాల్లోకి నెడుతుందన్నారు. అదానీకి రుణాలు ఇస్తూ సంస్థకు కావాలనే రుణ సదుపాయం కల్పించటం లేదు. దీనిని ఒక ఖాయిలా పరిశ్రమగా చేయాలని మోడీ ప్రభుత్వ కుట్ర చేస్తున్నంది. ప్రజల ధనం బ్యాంకులకు ఎగ్గొట్టన సంపన్నులకు లక్షల కోట్లు రూ?లు మాఫీ చేస్తున్నదని, ప్రభుత్వానికి 50వేల కోట్లు ఆదాయం సమకూర్చిన స్టీల్‌ప్లాంటుకు వడ్డీ మాఫీ చేయడం లేదన్నారు. దేశంలోని ప్రయివేటు ఉక్కు పరిశ్రమలు టాటా, జిందాల్, మిట్టల్, భూషణ్‌కు గనులు కేటాయిస్తున్నారని, ప్రభుత్వరంగలో వున్న విశాఖ స్టీల్‌ప్లాంటుకు సొంత గనులు ఇవ్వడం లేదన్నారు. ప్రైవేటు ఉక్కు పరిశ్రమలకు లక్షల కోట్లు అప్పులున్నాయి. స్టీల్‌ప్లాంట్‌కు కేవలం 20వేల కోట్లు మాత్రమే అప్పు వున్నది. పరిశ్రమను పూర్తి సామర్ధ్యంతో నడిపించేందుకు కేంద్రం సహకరిస్తే లాభాలు ఆర్జించి చూపించిందన్నారు. కావాలనే స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీసి మోడీ అనుకూల కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే కేంద్రం ఇదంతా చేస్తుందన్నారు.

స్టీల్‌ప్లాంట్ అమ్మకం జరిగితే 3లక్షల కోట్లు రూ? ప్రజల ఆస్థి ప్రైవేటుపరమవుతోందని. మూతపడే ప్రమాదముందని. 6500మంది నిర్వాశితులు అన్యాయమైపోతారని, వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయం గండిపడుతుందని, రైతులు త్యాగం చేసిన వేల ఎకరాల భూమిని కార్పొరేట్లు కొల్లగొడుతారని, వేల సంఖ్యలో ఉపాధి, విశాఖ వాణిజ్యం, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.

కనుక విశాఖకు మణిహారం వంటి విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం అపుతూ పార్లమెంటులో మోడీ ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు. ఇందుకు ఆంధ్రరాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులందరూ పార్టీలకతీతంగా పోరాడలాన్నారు. ప్రతి పక్ష పార్టీల సహకారం తీసుకొని పార్లమెంటును స్తంభింప చేయాలని జగన్ ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడ గట్టాలని జెఎసి డిమాండ్ చేసారు.



స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో గత 2సం.రాల నుండి జివియంసి గాంధీ విగ్రహం వద్ద నిరశన దీక్షలు జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 1కి ఈ శిబిరం 2సం?రాలు పూర్తి అవుతుందని ఈ సందర్భంగా ఏప్రిల్ 1న ఉదయం 10గంటలకు పెద్ద ఎత్తున జివియంసి గాంధీ విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్మించాలని జెఎసి నిర్ణయించింది. కావున విశాఖ కార్మిక వర్గం, ప్రజలు ఈ కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు.

ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ ఛైర్మన్ పడాల రమణతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఎఐటియుసి నాయకులు జి.వామనమూర్తి, సిఎఫ్‌టియు కేంద్ర నాయకులు కనకారావు, లక్ష్మి, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, మల్లన్న, ఎఐఎఫ్‌టియు నాయకులు శంకరరావు, వైఎస్‌ఆర్‌టియుసి నాయకులు చంద్రశేఖర్ మరియు ఐద్వా నాయకులు డి.కొండమ్మ, ప్రజానాట్యమండలి నాయకులు ఎం.చంటి, డి.నాగేశ్వరరావు, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, కెవిపిఎస్ నాయకులు వై.రాజు, మోటారు యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 40000 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందిస్తాం: జమ్మాన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** 2023నాటికి నలబై వేల గృహాలు లబ్ధిదారులు కు అందించాలనే లక్ష్యం అని ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.పర్యటనలో భాగంగా నేడు టిడ్కో రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రం మొత్తము మీద ఏప్రియల్, మే 2023 నాటికి వివిధ కార్పొరేషన్లు మునిసిపాలిటీ లలో సుమారుగా శ్రీకాకుళం గుడివాడ గుంటూరు నర్సరావుపేట కందుకూరు పొన్నూరు కావలి అల్లగెడ్డ ధోన్ ఎలమంచిలి పిఠాపురం పట్టణాలలో 40 వేల టిడ్కో గృహ ప్రవేశాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణ పై టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ.సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్), బోర్డ్ డైరెక్టర్స్, చీఫ్ ఇంజనీర్ గోపాల క్రిష్ణమూర్తి మరియు మరియన్న గార్లతో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొనడం జరిగింది. సమావేశంలో రాష్ట్రములో జరుగుతున్నటువంటి, టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతి పై సంభందిత ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి చర్చించి, టిడ్కోహౌసింగ్ పై ప్రభుత్వము యొక్క విధానాలను ఆలోచనలను వారందరికీ తెలియజేయడం జరిగింది.ప్రభుత్వం నిర్దేశించిన విధముగా ఇంకనూ గృహ ప్రవేశాలు చేయవలసి ఉన్నటువంటి ప్రాంతాలలో నిర్ణీత కాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో ఎప్పటికప్పుడు మాట్లాడి సమన్వయముతో సమిష్టిగా కృషి చేసి అనుకున్న లక్ష్యాలను సాధించే దిశలో కీలక పాత్ర పోషించాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేయటం జరిగింది. రాష్ట్రంలో నేటివరకు గృహ ప్రవేశాలు జరిగినటువంటి విజయనగరం, ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి కర్నూల్ మరియు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలలో ఇప్పటికే సుమారుగా యాభై వేల గృహాలను లబ్ధిదారులకు అందించడం మరియు ఈ మధ్యకాలంలో ఆయా ప్రాజెక్ట్ ప్రాంతాలలో తన పర్యటనలో గమనించిన అంశాలు ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు మరియు వాటి నివృత్తికి తీసుకోవలసిన చర్యలు అదే విధముగా భవిష్యత్ లో ఇంకనూ కావలసిన అవసరాలు గురుంచి అడిగి తెలుసుకొని పలుకీలక సూచనలు తెలియజేయడం జరిగింది. రెసిడెంటిల్ వెల్ఫేర్ అసోసియేషన్ లు ఏర్పాటు కు ప్రభుత్వానికి అనుమతికొరకు రాష్ట్రము లో మిగిలిన పురపాలక సంఘాలలో గృహనిర్మాణాలు ప్రగతి మీద చర్చించుట జరిగింది. విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో మెప్మా డిపార్ట్మెంట్ వారితోనూ మునిసిపల్ అధికారులతోను కలిసి సమన్వయముతో పనిచేసి ఇంకనూ బ్యాంక్ ల వద్దనుండి



సుమారుగా 3000 కోట్ల రూపాయలను లబ్ధిదారుల పేరిట ఋణ సదుపాయం కల్పించాల్సి ఉండగా ఆ మొత్తమును వారి పేరిట కల్పించి ప్రభుత్వమునకు రావలసిన మూలధనం సమకూరే విధముగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరడం జరిగింది, తద్వారా ఇంకనూ పూర్తి చేయవలసిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను అందించేటట్లు తగు ప్రణాళికలు రూపొందించి సంభందిత ప్రగతిని సమగ్ర నివేదిక రూపములో కేంద్ర కార్యాలయంనకు పంపించాలని అధికారులను కోరడం జరిగింది.విధంగా రాష్ట్రము మొత్తము మీద వివిధ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు,నగర పంచాయతీలు వారీగా నేటివరకు లబ్ధిదారుల పేరిట జరిగినటువంటి ఇళ్ళ రిజిస్ట్రేషన్స్ రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత అదే విధముగా వారి పేరిట విద్యుత్ కనెక్షన్లు అనేటటువంటి అంశాలపై విపులముగా చర్చించడం జరిగింది. తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్ లు రాఘవ రావు శ్రీమతి నాగేశ్వరమ్మ నవరత్నాలు నోడెల్ ఆఫీసర్ విజయకుమార్ జనరల్ మేనేజర్. జి.హరనాథ్ బాబు ,చీఫ్అకౌంట్స్ ఆఫీసర్, శ్రీనివాస రాజు ఇతర రాష్ట్ర కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోలమాంబ అమ్మవారి రాట



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు, ముడసర్లోవ దరి, సంజయ్ గాంధీ కాలనీ కొలువైన గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి పంచ రాత్రి జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు ఆధ్వర్యంలో పండగ రాట ను ఆలయ అర్చకులు శ్రీ తేజ శర్మ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్క రమాని విజయనిర్మల వెంకట్రావు, తొమ్మిదో వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారి చేతుల మీదుగా అమ్మవారి పండుగరాటను వేశారు. ఈ సందర్భంగా అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ 14 గ్రామాల గ్రామదేవత శ్రీ పోలమాంబ అమ్మవారి పండుగ కు భక్తులు అందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పండగను విజయవంతం చేయాలని కోరారు. ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ కంచు మూర్తి నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా అమ్మవారి పంచ రాత్రి జాతర మహోత్సవాలను దిగ్విజయంగా చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలోని తారకరామా నగర్ కాలనీలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో ద్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు తేతలి జగ్గిరెడ్డి, తేతలి వెంకట రామారెడ్డి, చింతా వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, తేతలి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో



ఆదివారం, సోమవారం ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి చివరిగా సోమవారం నాడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు. అలాగే భారీ ఎత్తున హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రెండు రోజులు కూడా భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి వినాయక స్వామి వారి ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.కాగా ఈ ధ్వజస్థంభాన్ని తొస్సిపూడి గ్రామానికి చెందిన దాత కర్రి విజయ భాస్కర్ రెడ్డి, వరలక్ష్మి దంపతులు ఆలయానికి సమర్పించడం జరిగినది.

## స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులలో కారణాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కూడా దరఖాస్తులను సేకరించారు. డిఆర్ఓ వెంకటరమణ వికలాంగుల వద్దకు వెళ్లి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈరోజు జరిగిన స్పందన కార్యక్రమానికి 175 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అందరూ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ల నూతన ప్రతిపాదనలపై తీవ్ర ఆందోళన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బోయ వాల్మీకి, బెంతు ఒరియా లను ఎస్టీలలో చేర్చాలని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రద్దు చేయాలని ఆ కులాలను ఎస్టీలలొ చేర్చ వద్దని రైతు కూలీ సంఘం, ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పార్వతీపురం రైతు కూలీ సంఘం ఆఫీస్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం పిఓ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఊయక ముత్యాలు మాట్లాడుతూ బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలి అనే తీర్మానం చేయడం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగమేనని ఈసారి ఎలాగైనా గెలవాలి అంటె వాళ్ల ఓట్లు అవసరం అవుతాయనె ఉద్దేశంతో ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టుకున్నారని అన్నారు. ఇదివరకు ఈ కులాలు ఎస్సీలలో ఉండేవారని తరువాత 1956 లో జరిగిన షెడ్యూల్ కులాల జాతుల సవరణ చట్టం. ఈ కులాలు పురోగతి చెందాయని అంటరానితనం నుంచి, ఒంటరితనాల నుంచి మార్పు చెందాయని చెప్పడంతో ప్రభుత్వాలు ఎస్సీ నుంచి తొలగించి బీసీ(ఏ ) గా నమోదు చేశారు అని అన్నారు. ఎస్సీ లో ఉన్న వారిని బీసీ(ఏ) గా మారిస్తే మరల ఎస్సీ గా మార్చుకుండ ఎందుకు ఎస్టి గా మారుస్తున్నారు. అని ఇది ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయం అని అన్నారు. గిరిజన సంఘాలతో,గిరిజనులతో కనీసం చర్చలు అయినా చేయకుండా తీర్మానాన్ని ప్రవేశపెట్టడం. రాజ్యాంగాన్ని చట్టాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. గిరిజనులు అనేక దఫాలుగా నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూలు గ్రామాలుగా ప్రకటించమని అడిగినా, రోడ్లు లేని ఎన్నో గ్రామాలు రోడ్లు వేయమని అడిగినా, మంచినీటి సదుపాయాలు, పాఠశాలలు నిర్మించమని అడిగినప్పుడు, జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని అడిగినప్పుడు, కనీసం పట్టించుకోని ప్రభుత్వాలు ఇప్పుడు హడావిడి లేకుండా చాప కింద నీరులా ఈ తీర్మానాలను ప్రవేశపెట్టడం ఎవరి లాభాల కోసమో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే గిరిజనుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు హిమరిక మిన్నారావు మాట్లాడుతూ గిరిజనుల్లో నేటికీ కూడా అక్షరాస్యత శాతం 46% కి మించి లేదని ఉద్యోగాలు చేస్తున్న వారి శాతం అన్ని వర్గాలతో పోలిస్తే వీరిలోనే అత్యల్పమని, అన్ని వర్గాల కన్నా బాగా వెనుకబడిన వారిగా ఉన్నందువలన వీరిలోకి బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను చేర్చడం వలన రేపు వారి తో పోటీ పడడం గిరిజనల కు కష్టంగా మారుతుందని వెనుకబడిన వర్గాలు



ఇంకా వెనుకబడినవి గానే మిగిలిపోతాయని రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఎందుకు పెట్టారో ఆ పర్పస్ నెరవేరకుండా పోతుందని అన్నారు. ప్రస్తుతానికి ఎస్టీ కమ్యూనిటీలో 35 లక్షల మంది ఉండగా బోయ వాల్మీకి, బెంతు ఒరియాలు 40 లక్షల మంది ఉన్నారని మొత్తం కలుపుకుంటే 75 లక్షల మంది అవుతారని రేపు పొద్దున్న రిజర్వేషన్ లో ఉన్న ఉద్యోగాలు గిరిజనులకు అందకుండా పోతాయని అన్నారు. వివిధ వర్గాల ప్రజలను ఎస్టీ జాబితాలో చేరిస్తే చాలు ఉద్యోగాలు వచ్చేస్తాయని మభ్య పెట్టకుండా అందరికీ ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని అందుకు తగినట్టుగా ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఆ వైపుగా ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు ఎస్ .విశ్వేశ్వరరావు, కె .చిన్నప్ప, కొర్రా గోపాలం, దాసరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ మాంబ విగ్రహాన్ని ప్రతిష్టించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో దుర్గమాంబ అమ్మవారి విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం ప్రతిష్టించారు. అదేవిధంగా అమ్మవారి ఆలయాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు వైకాపా అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488